జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 264 | హైదరాబాద్, జులై 14 బుధవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## విద్యాసంస్థల్లో ఇక ...

## నేడు మరో మారు కేబినేట్ సమావేశం

# స్థానిక విద్యార్థులకే 50శాతం సీట్లు..

## కేబినేట్ నిర్ణయం

హైదరాబాద్,జులై 13, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ కేబినెట్ మంగళవారం కీలక నిర్ణయం తీసుకున్నది. ప్రభుత్వ గురుకులాలు, విద్యా సంస్థల్లో స్థానిక రిజర్వేషన్లు కేటాయించాలని నిర్ణయించింది. ఆయా నియోజకవర్గాల విద్యార్థులకు 50శాతం సీట్లు కేటాయించాలని సీఎం కేసీఆర్ నేతృత్వంలో సమావేశమైన మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. దీంతో స్థానిక విద్యార్థులకు ఆయా విద్యాలయాల్లో మరిన్ని సీట్లు అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రతినెలా జరిగే సమావేశాలకు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీపీ, జడ్పీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్లను విధిగా ఆహ్వానించాలని అధికారులను కేబినెట్ ఆదేశించింది.ప్రస్తుతం ప్రగతి



భవన్‌లో సీఎం కేసీఆర్ అధ్యక్షతన కేబినెట్ సమావేశం కొనసాగుతున్నది. సమావేశంలో పల్లె, పట్టణ ప్రగతి పురోగతిపై పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలు కేబినెట్‌కు నివేదికలు సమర్పించాయి. నెలలోపు వైకుంఠధామాలు పూర్తిచేయాలని మంత్రులకు సీఎం ఆదేశించారు. అన్ని గ్రామాల్లో వీధి దీపాల కోసం ఏర్పాట్లు చేయాలని, ఇందుకు మూడోవైర్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ శివారు పురపాలికల్లో నీటి సమస్యపై కేబినెట్‌లో చర్చ జరగ్గా.. తక్షణమే అదనంగా రూ.1,200 కోట్లను ముఖ్యమంత్రి మంజూరుచేశారు.నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం కేసీఆర్ ఆదేశించారు. మరో వైపు రాష్ట్రంలోని భూముల విలువ పెంపు, రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై కేబినెట్‌లో కొనసాగుతున్న ప్రత్యేక చర్చ కొనసాగుతున్నది. మున్సిపాలిటీల అభివృద్ధి కోసం లాండ్ పూలింగ్ వ్యవస్థలో ప్రత్యేకంగా లే అవుట్లను అభివృద్ధి చేయాలని, అందుకు సంబంధించిన అవకాశాలను, విధివిధాలాను అన్వేషించాలని మున్సిపల్ శాఖ అధికారులను కేబినెట్ ఆదేశించింది.

**ఇక ఉద్యోగ నియామకాలకు జాబ్ క్యాలెండర్**

ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల విషయంలో రాష్ట్ర కేబినెట్ మరో కీలక నిర్ణయం తీసుకున్నది. ఇకపై ఉద్యోగాల నియామకాలకు సంబంధించి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను అందుబాటులోకి తేవాలని సంకల్పించింది. సీఎం కేసీఆర్ నేతృత్వంలో మంగళవారం మంత్రివర్గం సమావేశమైంది. ఇకపై ఉద్యోగాల నియామకాలకు సంబంధించి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను అందుబాటులోకి తేవాలని సంకల్పించింది. ఈ మేరకు అన్ని రకాల పోస్టులలో ఖాళీలను గుర్తించిన తర్వాత ప్రతి సంవత్సరం రిక్రూట్‌మెంట్ కోసం 'వార్షిక (మిగతా 2లో..)



## నేతలందరూ టచ్‌లోనే ఉన్నారు: రేవంత్

హైదరాబాద్,జులై 13, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో వివిధ పార్టీలకు చెందిన కొంతమంది నేతలు తనతో టచ్‌లో ఉన్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వెల్లడించారు. కాంగ్రెస్‌లో అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం ఉంటుందని స్పష్టం చేశారు. రెండు, మూడు రోజుల్లో పీసీసీ అధికార ప్రతినిధులను నియమించనున్నట్లు చెప్పారు. తెదేపా తెలంగాణ మాజీ అధ్యక్షుడు ఎల్ రమణకు నాలుగు సార్లు భోజనం పెట్టి.. ఆ తరువాత సీఎం కేసీఆర్ తెరాసలోకి తీసుకున్నారని ఆరోపించారు. ఇవాళ ముగ్గురు నేతలు తనను కలిసి పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారన్నారు. వారిలో భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ సోదరుడు, నిజామాబాద్ మాజీ మేయర్ ధర్మపురి సంజయ్‌బీ జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, మహబూబ్‌నగర్ భాజపా జిల్లా అధ్యక్షుడు ఎర్ర శేఖర్ ముదిరాజ్‌బీ భూపాల్‌పల్లికి చెందిన తెదేపా మాజీ నేత గండ్ర సత్యనారాయణలు ఉన్నట్లు వివరించారు. మూడు వర్గాలకు చెందిన నేతలు పార్టీలోకి వస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల బాధ్యుడు మాణికం ఠాగూర్‌కుహౌరూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ అధ్యక్షుడు అయ్యారని కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలపై రేవంత్ రెడ్డి స్పందించారు.హౌ"కౌశిక్‌రెడ్డి చిన్న పిల్లవాడు. ఆ మాటలు అతనివి కావు. సీఎం కేసీఆర్ మాట్లాడించినవి. హుజూరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిని ఇప్పుడే ప్రకటించం. (మిగతా 2లో..)

# కోవిడ్ వేరియంట్లపై పర్యవేక్షణ అనివార్యం

## ఈశాన్య రాష్ట్రాల సీఎంలకు మోదీ సూచన

న్యూఢిల్లీ,జులై 13, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్ వేరియంట్లను ట్రాక్ చేయడంతో పాటు కరోనా వైరస్ మ్యుటేషన్‌పై కఠిన పర్యవేక్షణ తప్పనిసరని ప్రధాని నరేంద్ర మోదీ ఈశాన్య రాష్ట్రాల ముఖ్యమంత్రులకు దిశానిర్దేశం చేశారు. ఈశాన్య రాష్ట్రాల్లో కోవిడ్ పరిస్థితిని సమీక్షించేందుకు ఆయా రాష్ట్రాల సీఎంలతో ప్రధాని వర్చువల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మ్యుటేషన్, దాని ప్రభావంపై నిపుణులు అధ్యయనం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ముందస్తు జాగ్రత్తలు, తగిన చికిత్స కీలకమని అన్నారు. కోవిడ్ నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. సామాజిక దూరం పాటించడం, మాస్క్ ధరించడం, వ్యాక్సిన్ తప్పనసరని అన్నారు. అదేవిధంగా టెస్టింగ్, ట్రాకింగ్, ట్రీట్‌మెంట్ వ్యూహం అనుసరించాలని, ఇది విజయవంతమైన వ్యూహంగా నిలిచిందని చెప్పారు.పర్యాటకం, వ్యాపారాలపై కోవిడ్ ప్రభావం ఉన్న విషయాన్ని ప్రధాని అంగీకరిస్తూనే, తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా హిల్ స్టేషన్లలో జనం గుమిగూడవద్దని హెచ్చరించారు. థర్డ్ వేవ్ రాకముందే ఎంజాయ్ చేయాలనుకునే వారి వాదనలను ప్రధాని తోసిపుచ్చారు. థర్డ్ వేవ్ తనంత




తాను రాదని, ప్రజలే అందుకు కారణమవుతారనే విషయాన్ని ముందు గుర్తించాలని హితువు పలికారు. థర్డ్ వేవ్‌ను ఎలా ఎదుర్కోవాలనే దానిపైనే అంతా ఆలోచన చేయాలని ఆయన సూచించారు. నిర్లక్ష్యం, పెద్దఎత్తున జనం గుమిగూడటం వల్లనే కేసులు పెరుగుతున్నాయని నిపుణులు పదేపదే హెచ్చరిస్తున్నారని అన్నారు.అందరికీ వ్యాక్సిన్ ఉచితంగా ఇస్తున్నందున వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం (మిగతా 2లో..)

## ప్రధానిగా ప్రమాణ స్వీకారానికి విముఖత..!



కాట్మండూ: నేపాల్ ప్రధానమంత్రిగా నియామకమైన నేపాలీ కాంగ్రెస్ అధినేత షేర్ బహదూర్ దూబా ప్రమాణ స్వీకారానికి ససేమిరా అంటున్నారు. తనకు అందించిన అపాయింట్‌మెంట్ లేఖలో రాజ్యాంగ నిబంధనను చేర్చలేదని, అది చేర్చేంత వరకు తాను ప్రమాణ స్వీకారం చేయనని మంగళవారం ఆయన తేల్చి చెప్పారు. వాస్తవానికి ఆయన ఈరోజు సాయంత్రం 6 గంటలకే ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంది. అయితే పై కారణంతో ఆయన ప్రమాణ స్వీకారం చేయనని ప్రకటించడం గమనార్హం. షేర్ బహదూర్ దూబాని ప్రధానమంత్రిగా నేపాల్ అధ్యక్షుడు బైద్య దేవీ భండారీ నియమించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 76(5) ప్రకారం దూబాని ప్రధానిగా నియమించినట్లు అధ్యక్ష భవనం విడుదల చేసిన ఉత్తర్వులో పేర్కొన్నారు.

## తెలుగు విద్యార్థినికి యూఎస్ కాలేజీ

# రూ.2 కోట్ల స్కాలర్‌షిప్

హైదరాబాద్: తెలంగాణాకు చెందిన శ్వేతా రెడ్డి(17) అనే విద్యార్థినికి అమెరికాలోని ప్రముఖ లాఫాయేట్ కాలేజీ ఏకంగా 2 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్‌ను ఆఫర్ చేసింది. లాఫాయేట్ కాలేజీలో 4 ఏళ్ల బ్యాచిలర్ డిగ్రీ(మ్యాథ్స్, కంప్యూటర్ సైన్స్) కోర్సులో అడ్మిషన్‌తో పాటు ఈ స్కాలర్‌షిప్‌ను ప్రకటించింది. డైయర్ ఫెలోషిప్ పేరిట కాలేజీ ఇచ్చే ఈ స్కాలర్‌షిప్‌కు ప్రపంచవ్యాప్తంగా కేవలం ఆరుగురు ఎంపికవగా అందులో శ్వేతారెడ్డి ఒకరు. హైస్కూల్ స్థాయిలో శ్వేతారెడ్డి కనబరిచిన ప్రతిభ, నాయకత్వ లక్షణాలు తమను మెప్పించాయని లాఫాయెట్ కాలేజీ యాజమాన్యం తెలిపింది. కాగా.. ఈ స్కాలర్‌షిప్ సాధించడం పట్ల శ్వేత హర్షం వ్యక్తం చేశారు. ఇది తనకు ఎంతో గర్వకారణమని వ్యాఖ్యానించారు. తనకు ఇటువంటి అద్భుత అవకాశం రావడం వెనుకు




డెక్స్‌టెరిటీ గ్లోబల్ సంస్థ ఇచ్చిన శిక్షణ, ప్రోత్సాహం ఎంతో ఉందని ఆమె పేర్కొన్నారు. డెక్స్‌టెరిటీ టూ కాలేజ్ అనే కేరిర్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో చేరిన శ్వేత నాలుగేళ్ల పాటు శిక్షణ పొందారు. ఈ క్రమంలో నాయకత్వ పటిమతో పాటు సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోగలిగానని శ్వేత పేర్కొన్నారు. కేరిర్‌లో తనకు మార్గదర్శిగా నిలిచిన డెక్స్‌టెరిటీ గ్లోబల్ సంస్థ సీఈఓ శరద్ సాగర్‌కు తాను ఎప్పటికీ రుణపడి ఉంటానని వ్యాఖ్యానించారు. కాగా.. శ్వేతకు స్కాలర్‌షిప్ రావడం పట్ల డెక్స్‌టెరిటీ సీఈఓ శరద్ సాగర్ హర్షం వ్యక్తం చేశారు. రాబోయే తరాల నాయకులను సిద్ధం చేయడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కేరీర్‌కు సంబంధించి తన సంస్థ ఇచ్చిన ట్రెయినింగ్‌తో ఎంతో మంది కొలంబియా, యేల్ యూనివర్శిటీ, జార్జి టౌన్, టఫ్ట్స్, కేస్ వెస్టర్న్, నార్త్‌వెస్టర్న్, యూనివర్శిటీ ఆఫ్ టొరంటో, బోస్టన్ యూనివర్శిటీ, యూనివర్శిటీ ఆఫ్ లండన్, తదితర ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పొందారని ఆయన పేర్కొన్నారు.



## బీజేపీ ముఖ్యనేతలతో బండి సంజయ్ సమావేశం

హైదరాబాద్: బీజేపీ ముఖ్యనేతలతో ఆ పార్టీ నేత బండి సంజయ్ సమావేశమయ్యారు. ఈ భేటీకి పదాధికారులు, జిల్లాల అధ్యక్షులు హాజరైనారు. జిల్లా స్థాయిలో సంస్థాగతంగా ఉన్న సమస్యలపై చర్చించే అవకాశం ఉందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. పాదయాత్ర విజయవంతం కోసం 25 కమిటీలు వేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పాదయాత్రకు కేంద్ర మంత్రులు, జాతీయ నేతలను ఆహ్వానానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఆగస్టు 9న భాగ్యలక్ష్మీ ఆలయం నుండి బండి సంజయ్ పాదయాత్ర ప్రారంభంకానుంది. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవటం కోసమే పాదయాత్ర చేస్తున్నట్లు బండి సంజయ్ ప్రకటించారు.



## కోవిడ్ వేరియంట్లపై పర్యవేక్షణ అనివార్యం

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని ప్రధాని సూచించారు. కోవిడ్ వ్యాప్తి చెందే అవకాశాలున్నాయని అనుకున్న చోట సత్వర వ్యాక్సినేషన్ ప్రక్రియ చేపట్టాలని ఈశాన్య రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ప్రధాని సూచించారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఆరోగ్య మౌలిక వసతుల కల్పనకు ప్యాకేజీ ఉపకరిస్తుందన్నారు. అలాగే పడకల సంఖ్య, ఆక్సిజన్ సౌకర్యాలు పెంచడం వంటివి వేగవంతం చేయాలన్నారు. పీఎం కేర్స్ ద్వారా దేశంలో వందలాది ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పీఎం కేర్స్‌తో ఈశాన్య రాష్ట్రాల్లో 150 ప్లాంట్లు ఏర్పాటు చేసుకునే వీలు కలిగిందని అన్నారు. సాధ్యమైనంత త్వరగా ఈ ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ పూర్తి చేయాలని ముఖ్యమంత్రులకు ప్రధాని విజ్ఞప్తి చేశారు. అలాగే కోవిడ్ నిరోధక టెస్టులు వేగవంతం చేయాలని, సమష్టిగా కరోనా వ్యాప్తిని ప్రజలు ఎదుర్కోగలరనే నమ్మకం తనకు ఉందని అన్నారు. రాష్ట్రాలకు అవసరమైన సహాయానికి కేంద్రం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ప్రధాని మోదీ ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో నాగాలాండ్, త్రిపుర, సిక్కిం, మేఘాలయ, మిజోరం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, అసోం ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా ఈ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు.

## నేతలందరూ టచ్‌లోనే ఉన్నారు: రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

తెరాసతో కౌశిక్ రెడ్డి టచ్‌లో ఉన్న విషయం నాకు ముందే తెలుసు. హుజూరాబాద్‌లో కౌశిక్ రెడ్డికి తెరాస టికెట్ ఇస్తుందని నేను అనుకోవడం లేదు. ప్రస్తుతం హుజూరాబాద్‌లో తెరాసకు సరైన అభ్యర్థి లేనందునే కాంగ్రెస్ పార్టీ నేతకు గాలం వేశారు. నిన్నటి పెట్రోల్, డీజిల్ పెంపుపై నిరసన కార్యక్రమాలకు మంచి స్పందన వచ్చింది" అని రేవంత్ తెలిపారు.

## విద్యాసంస్థల్లో ఇక ...
## స్థానిక విద్యార్థులకే 50శాతం సీట్లు..

(మొదటి పేజీ తరువాయి)

క్యాలెండర్'ను తయారు చేయాలని కేబినెట్ అధికారులను ఆదేశించింది.ప్రతి సంవత్సరం ఖాళీల భర్తీకై.. 'వార్షిక నియామక క్యాలెండర్' (జాబ్ క్యాలెండర్)ను తయారు చేసి అందుకు అనుగుణంగా విధిగా భర్తీ ప్రక్రియ నిర్వహించాలని సూచించింది. మరో వైపు ఉద్యోగ ఖాళీల భర్తీకై చేపట్టాల్సిన చర్యలు, ఖాళీల గుర్తింపు కోసం బుధవారం సైతం కేబినెట్ సమావేశం కొనసాగనుంది. ఈ సమావేశానికి అన్ని శాఖల కార్యదర్శులను పూర్తి వివరాలతో హాజరు కావాలని కేబినెట్ ఆదేశించింది. రేపు మధ్యాహ్నం తిరిగి రెండు గంటలకు కేబినెట్ సమావేశం ప్రారంభం కానున్నది.కొత్త జోనల్ వ్యవస్థకు అనుగుణంగా ఉద్యోగుల జిల్లాల వారీగా కేటాయింపులు, నూతన జిల్లాల వారీగా పోస్టులు కేటాయించాలని.. ఈ మేరకు అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రివర్గం ఆదేశించింది. టీఎన్జీవో, టీజీవో ప్రతినిధులు సీఎం కేసీఆర్‌కు చేసిన విజ్ఞప్తి మేరకు కేబినెట్ చర్చించింది. ఉద్యోగ సంఘాల కోరిక మేరకు జిల్లాల వారీగా పోస్టుల కేటాయింపు, అధికారుల కేటాయింపును సత్వరమే చేపట్టాలని, ఖాళీల గుర్తింపు.. భర్తీ ప్రక్రియ సత్వరమే జరగాలని అధికారులకు సూచించింది.

# వర్క్ ఫ్రమ్ హోమ్ కు మంచి డిమాండ్

హైద్రాబాద్, జూలై 13, :లాక్ డౌన్‌తో ఉపాధి కోల్పోయిన వారు, కరోనా వ్యాప్తితో జాబ్‌కు దూరమైన వారు ఇంట్లోనే ఉండి ఇన్‌కం పొందే మార్గాలు వెతుకుతున్నారు. పార్ట్ టైం, ఫుల్ టైం వర్క్ ఫ్రం హోం బేస్డ్ జాబ్స్ కోసం ఆన్‌లైన్‌లో సెర్చ్ చేస్తున్నారు. సిటీలో కరోనా కేసులు పెరుగుతుండగా, కంపెనీలన్నీ తక్కువ సిబ్బందితో పని చేయిస్తున్నాయి. మరికొన్ని కంపెనీలు జాబ్‌ల నుంచి తొలగించడంతో చాలామంది ఎంప్లాయ్స్ సొంతూళ్లకు వెళ్లిపోయారు. కొన్ని కంపెనీలు ఇంటి నుంచే పని చేసేలా తాజాగా రిక్రూట్ చేసుకుంటుండం వారికి కలిసి వస్తోంది. కంప్యూటర్ నాలెడ్జ్, టైపింగ్, టెక్నికల్ స్కిల్స్ ఉన్న వారిని రిక్రూట్ చేసేందుకునే కన్సల్టెన్సీలు ముందుకొస్తున్నాయి. పార్ట్ టైం, ఫుల్ టైం, ఫ్రీ లాన్స్ చేసే వారికి రిక్రూటర్లు జాబ్ ఆఫర్ చేస్తున్నారు. వర్క్ ఫ్రం హోం, బీపీవో, టెలీకాలర్, ఆన్ లైన్ డేటా ఎంట్రీ, ఫ్రీ లాన్స్ ఎస్ఈఓ జాబ్స్ తోపాటు క్యాప్చా ఎంట్రీ, ఆన్ లైన్ ఫాం ఫిల్లింగ్, డిజిటల్ సర్వే జాబ్ ల కోసం ఆన్ లైన్ ద్వారా రిక్రూట్ చేసుకుంటున్నారుసిటీలో దిల్‌సుఖ్‌నగర్, గాంధీనగర్, అమీర్ పేట్, ఎస్ఆర్ నగర్, మాదాపూర్, అయ్యప్ప సొసైటీ ఏరియాల్లో రిక్రూటింగ్ కంపెనీలు ఎక్కువగా ఉన్నాయి. లాక్‌డౌన్ మొదలు దాదాపు ఆఫీసులన్నీ వర్క్ ఫ్రం హోం ఫాలో అవుతున్నాయి. దాంతో తక్కువ శాలరీకి పని చేసే వారిని కన్సల్టెన్సీలు రిక్రూట్ చేసుకుంటున్నాయి. ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్ ఆధారంగా జాబ్ ప్రొఫైల్‌ను బట్టి సెలెక్ట్ చేస్తున్నాయి. పని గంటలు, వర్క్ ప్రోగ్రెస్ ఆధారంగా శాలరీ ఇస్తున్నాయి. వారం లేదా15 రోజులకు పేమెంట్ చేస్తున్నట్లు అమీర్ పేటకు చెందిన డేటా ఎంట్రీ జాబ్ రిక్రూటర్ నాగరాజు తెలిపారు. 20 రోజుల నుంచి పార్ట్ టైం, ఫుల్ టైం జాబ్స్ కోసం ఇచ్చే డిజిటల్ క్లాసిఫైడ్స్‌కు కాల్స్ పెరిగాయని, ఇతర జిల్లాల నుంచి కూడా ఫోన్లు వస్తున్నాయని పేర్కొన్నారు.ఇలాంటి టైమ్‌లో అర గంట పని చేస్తే వందల్లో సంపాదన అంటూ ఇచ్చే ప్రకటనలతో ఎక్కువగా మోసపోయే ప్రమాదం ఉంది. కంపెనీ, వెబ్ సైట్, కల్పించే పని ఆధారంగా కన్సల్టెన్సీలను సెలెక్ట్ చేసుకోవాలి. పార్ట్ టైం, ఫుల్ టైం జాబ్స్ కల్పిస్తామని ప్రాసెసింగ్, అడ్మిషన్ ఫీజు పేరిట కొంత మొత్తం వసూలు చేసి, తప్పించుకునేవారు ఉంటారు. దానికి బదులుగా ఆన్ లైన్ లో వర్క్ ఫ్రం హోం కల్పించే వెబ్ సైట్లను చూడాలి. ఫీజులు, చార్జీలు లేకపోతేనే ముందుకెళ్లాలి. బ్యాంక్ డీటెయిల్స్‌ఎవరికీ షేర్ చేయొద్దని రిక్రూటర్లు, సైబర్ నిపుణులు సూచిస్తున్నారు.

# ప్రతి ఒక్కరికి బోదకాలు నివారణ మాత్రలు అందేలా చర్యలు: జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి

మంచిర్యాల బ్యూరో,జూలై 13, ప్రజాపాలన : 2 సంవత్సరాల వయస్సు పైబడిన ప్రతి ఒక్కరికి బోదకాలు నివారణ మాత్రలు అందేలా సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమ పర్యవేక్షకురాలు డా? రాజశ్రీ, జిల్లా వైద్యాధికారులు, మున్సిపల్ కమీషనర్లు, సబ్-యూనిట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ బోధకాలు నివారణ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచా యతీల వారిగా గ్రామాలలో టాంటాం చేయించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని చూసించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులను, స్వయం సహాయక బృందాలను భాగస్వామ్యులను చేయాలని, ఈ వ్యాధిని రాకుండా చేయడానికి డి.ఈ.సి., ఆల్బండైజల్ మాత్రలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు., ఈ మాత్రలను అంగన్వాడీ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ రీసోర్స్ పర్సన్స్, స్వయం సహాయక బృందాల సభ్యులు గ్రామాలలో పర్యటిస్తూ ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టి అందరినీ భాగస్వా మ్యుల ను చేయాలని అన్నారు. జిల్లాలో 8 లక్షల 8 వేల 507 జనాభా ఉందని, ఇందులో 7 లక్షల 96 వేల 628 మంది 2 సంవత్సరాల వయస్సు పైబడిన వారందరికీ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. గర్భవతులు, తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్నవారు, గుండె, కిడ్నీ, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న వారికి మాత్రలు ఇవ్వడం జరుగదని, కొవిడ్ పాజిటివ్ ఉన్న వారికి ఐసోలేషన్ గడువు పూర్తి అయిన తరువాత మాత్రలు ఇవ్వడం జరుగుతుందని, ప్రతి బృందం సభ్యులు కొవిడ్ నిబంధనలు పాటిస్తూ గ్రామాలలో సంచరించాలని సూచించారు. ఆహారం తీసుకున్న తరువాత మాత్రమే మాత్రలు తీసుకోవాలని, ఎలాంటి పరిస్థితుల్లో బృందాలు ఈ మాత్రలు ప్రజల చేతికి ఇవ్వరాదని, చిన్న పిల్లలకు మాత్రలను నలిపి పిండి చేసి ఇవ్వాలని తెలిపారు.జిల్లాలో 1600 బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి బృందానికి 250 మంది జనాభాను కేటాయిస్తూ ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు.ఈ నెల 15వ తేదీన కార్యక్రమ మొదటిరోజునే 80శాతం పూర్తి అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, 16, 17 తేదీలలో మిగిలిన వారికి (మాప్ అప్) ఇవ్వడం



జరుగుతుందని తెలిపారు. మాత్రలు అందించిన ప్రతి ఇంటిపైన మార్క్ చేయాలని, కార్యక్రమ నిర్వహణ కోసం 30 మంది వైద్యాధికారులు, 49 మంది సూపర్వైజర్లు, 243 మంది ఆరోగ్య కార్యకర్తలు, 662 మంది ఆశా కార్యకర్తలు, 930 మంది అంగన్వాడీ కార్యకర్తలు, 1525 మంది ఇతర స్వచ్ఛంద కార్యకర్తలు నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా? నీరజ, జిల్లా ఉప వైద్యాధికారి డా? ఫయాజాఖాన్, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి, మున్సిపల్ కమీషనర్లు, సబ్-యూనిట్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలిసెట్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 13, ప్రజా పాలన :ఈనెల 17వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే పాలిసెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టెక్నికల్ బోర్డ్ వారి ఇబ్బందుల మేరకు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఈ పరీక్షలు ఉదయం 11 గంటల నుండి, మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఉంటుందని,



విద్యార్థులను10 గంటలనుండే పరీక్ష హాలులోకి అనుమతిస్తారని, 11 గం తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించరని అన్నారు. విద్యార్థులు మాస్కులు ధరించాలని, నిర్వాహకులు బయట నుండి విద్యార్థులను చేతికి శానిటైజర్ అందిస్తూ, థర్మల్ స్కీనర్ల తో పరిశీలించాలన్నారు. పరీక్షా కేంద్రంలో పరిశుభ్రమైన మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు.పాలిసెట్ జిల్లా కోఆర్డినేటర్శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో 5 పరీక్షా కేంద్రాలు ఉన్నాయని,మొత్తం 936మంది విద్యార్థులు హాజరు కానున్నారని, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు కోవిడ్ నిబంధనల మేరకుఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్, హెచ్ బి పెన్సిల్, పెన్ మాత్రమే తీసుకు రావాలన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ వారి సహకారంతో శానిటైజింగ్, చేయించాలని, పోలీస్, వైద్య సిబ్బందిని, సకాలంలో నిర్మించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## 'నీ భార్యే నీకు శని.. ఆమెను వదిలేస్తేనే ఎమ్మెల్యే అవుతావ్..'




నేటి అత్యాధునిక సమాజంలో ఎక్కడో ఓ చోటు మూఢనమ్మకాల మరకలు పడుతూనే ఉన్నాయి. అలాంటి ఘటనే ఇది. ఓ జ్యోతిష్కుడు చెప్పిన మాటలు విని తన భార్యను చిత్రహింసలకు గురిచేశాడో వ్యక్తి. అత్త, మామ లు కూడా కట్టుకున్న భర్తకు వంతపాడడంతో వారి వేధింపులు తాళలేక ఆ మహిళ పోలీసులను ఆశ్రయించింది. దీంతో అసలు విషయం బయటకు వచ్చింది. వివరాల్లోకి వెళితే.. మహారాష్ట్రలోని పూణె పట్టణానికి చెందిన రఘునాథ్ అనే రాజకీయ నాయకుడు.. హస్త రేఖలు చూసి జాతకం చెప్పే జ్యోతిష్కుడి వద్దకు వచ్చాడు.ఆ జ్యోతిష్కుడు రఘునాథ్ చేతిలోని రేఖలు చూసి.. 'నీ భార్యే నీకు శని.. ఆమె ఉన్నంత వరకు నీకు ఉన్నత పదవులు రావు, ఎమ్మెల్యే, మంత్రి కాలేవు' అని చెప్పాడు. ఆ జ్యోతిష్కుడు చెప్పిన మాటలు రఘునాథ్ మదిలో బలంగా నాటుకోవడంతో.. ఇంటికి వచ్చిన రఘునాథ్ తన భార్యను తీవ్ర వేధింపులకు గురి చేశాడు. భర్త తీరును అత్త, మామలకు చెప్పుకున్నా ఫలితం లేకపోయింది. వారు కూడా భర్తకు సహకరించి వేధింపులకు గురి చేయడంతో.. సదరు మహిళ పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, భర్త, అత్తమామలను అదుపులోకి తీసుకొని విచారించారు. పోలీసుల విచారణలో రఘునాథ్.. జ్యోతిష్కుడు చెప్పిన విషయాలు వెల్లడించడంతో పోలీసులు ఆశ్చర్యపోయారు. అనంతరం సదరు జ్యోతిష్యుడిని కూడా అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు పోలీసులు.అంతరిక్షంలోకి రాకెట్లను పంపి విశ్వ ప్రయాణం చేస్తున్నా.. కొందరు మాత్రం ఉన్న చోటే ఉంటూ.. వారి మెదడులో లేనిపోని అనుమానాలకు ఆజ్యం పోస్తూ.. ఈ జ్యోతిష్యుడు లాంటి వారి జేబులు నింపడమే కాకుండా జీవితాలను కూడా అంధకారంలోకి నెట్టుకుంటున్నారు. మనషుల కోసం జాతకాలు, సంప్రదాయాలు కానీ.. జాతకాలు, సంప్రదాయాల కోసం మనుషులు కాదు అని చర్చించుకుంటున్నారు ఈ విషయం తెలిసిన వాళ్లు.

## సింగరేణి సోలార్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ఐ.ఎఫ్.టి.యు డిమాండ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం ,జూలై 13 ,ప్రజా పాలన ప్రతినిధి :సింగరేణి వ్యాప్తంగా సోలార్ పవర్ ప్లాంట్ లో సుమారు 200 మంది కాంట్రాక్టు కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు వీరికి రావలసిన కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులూ సౌకర్యాలు కల్పించాలని మంగళవారం జిఎం సోలార్ సూర్యనారాయణ రాజుని ఐఎఫ్టియు ప్రతినిధి బృందం కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ శావాళి ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. సంజీవ్ లు మాట్లాడుతూ సింగరేణిలో సోలార్ విద్యుత్ కోసం సుమారు 20 సోలార్ ప్లాంట్లను సింగరేణి ఏర్పాటు చేసింది ఈ ప్లాంట్లలో కాంట్రాక్ట్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని వీరికి రావలసిన కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులు సౌకర్యాలూ అమలు చేయటం లేదని చాలీచాలని వేతనాలతో జీవితాలు వెళ్లదీస్తున్నారు అని శ్రమ దోపిడీకి గురవుతున్నారని ప్రిన్సిపాల్ ఎంప్లాయర్ గా ఉన్నా సింగరేణి ఈ హక్కులు అమలు పరచడంలో విఫలమైందని కనీస సౌకర్యాలు లేక అతి తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని హక్కులు అడిగిన కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ విధుల నుండి తొలగిస్తున్నారని అన్నారు. ప్రతి నెల వేతనాలు పదో తారీకు లోపు చెల్లించాలని కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులను అమలు చేయాలని రక్షణ పరికరాలు సమకూర్చాలని జి ఎం గారిని కోరడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి ఐ ఎఫ్ టి యు ఏరియా అధ్యక్షుడు పి సతీష్ తదితరులు పాల్గొనారు.

## జాతీయ ఫైలేరియా మరియు నులి పురుగుల నిర్మూలన కార్యక్రమము




ఈ నెల 15 16 17 తారీకు లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికీ ఇంటి వద్దనే బోదకాలు వ్యాధి మరియు నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం లో భాగంగా టిఫిన్ లేదా భోజనం చేసిన తరువాత ఈ టాబ్లెట్స్(DEC100mg, మరియు ఆల్బెండజోల్ 400 ఎంజీ ) డ్రగ్ అడ్మినిస్ట్రేటర్ అయినా వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్, ఐకెపి కార్యకర్తలు , మరియు వాలంటీర్ల సహాయంతో ఈ మాత్రలను ప్రజలకు దగ్గరుండి మిం గించడం జరుగుతుంది.. ఈ మాత్రలను రెండు సంవత్సరాల లోపు పిల్లలకి గర్భిణీ స్త్రీలకు ,కొవిడ్ తో బాధపడుతున్న వారికి, (కోవిడ్ తగ్గిన నెల తరువాత వేసుకోవచ్చు) దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మంచం లో ఉన్నవారు ఈ మాత్రలను వేసుకోకూడదు మిగిలిన ఆరోగ్యంతో ఉన్న ప్రజలందరూ( రెండు సంవత్సరములు దాటిన వారందరూ) ఈ మాత్రలు వేసుకోవచ్చు అని ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ గారు, డాక్టర్ వెంకటేష్ గారు తెలియపరుస్తూ ఆతుకూరు వంగవీడు గ్రామములు సందర్శించి కొవిడ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు నిబంధనలు పాటించాలని లక్షణాలు కనిపించిన వెంటనే ఆ గ్రామ ఆశా కార్యకర్తలు గానీ ,ఏఎన్ఎం గారిని గాని గారిని సంప్రదించాలని తెలియపరచి నారు.. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు భాస్కర్ రావు, మరియా రాణి, సి హెచ్ వో సుభాషిని , హెల్త్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, సర్పంచులు, సెక్రటరీలు వైద్య సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు .

# శేరిలింగంపల్లి మండలంలో 46 జీఓను అమలు చేయాలి: బీజేవైయం డిమాండ్

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శేరిలింగంపల్లి మండలంలో పూర్తి స్థాయిలో ఎమ్.ఈ.ఓ నియామకం కొరకు రంగారెడ్డి జిల్లా విద్యా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నందు సుకేంషికి బీజేవైయం శేరిలింగంపల్లి అసెంబ్లీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేవైయం ప్రధాన కార్యదర్శి కుమ్మరి జితేందర్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా పరిధిలోని శేరిలింగంపల్లి మండలం పూర్తిస్థాయిలో ఎమ్.ఈ.ఓ ని నియమించక మూడు సంవత్సరాలు పూర్తి అవుతుందని, ప్రక్క మండలానికి చెందిన ఆఫీసర్ ని, ఇంచార్జ్ ఎమ్.ఈ.ఓ గా నియమించి కాలయాపన చేస్తున్నారని, కరోనా విలయతాండవం వల్ల విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, మండల పరిధిలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఆన్లైన్ క్లాసుల పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తుంటే, పట్టించుకునే అధికారి లేదు, వసూలు చేసిన అధిక ఫీజులు పాఠశాలలు నుండి విద్యార్థులకు వెంటనే తిరిగి ఇప్పించాలి, జీఓ. సంఖ్య.46 ను అమలు చేయాలని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలపై ఒత్తిడి చేసేవిదంగా డి.ఈ.ఓ ఎ ని చే య ా ల ని కోరుతున్నామనినారు. ఇంచార్జ్ ఎమ్.ఈ.ఓ సమయ పాలన వల్ల మండలాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను సందర్శించడం లేదని, కావున మీరు వీలైన తొందరగా శేరిలింగంపల్లి మండలానికి పూర్తిస్థాయిలో (మండల ఎడ్యుకేటీషన్ ఆఫీసర్ )ని నియమించగలరని కోరుతూ, శేరిలింగంపల్లి అసెంబ్లీ భారతీయ జనతా యువ మోర్చా డిమాండ్ చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైయం నాయకులు శివ గౌడ్, బీజేవైయం డివిజన్ అధ్యక్షులు సిద్ధూ, శివకుమార్, మధుసూదన్ రావు, బీజేవైయం డివిజన్ నాయకులు శివశంకర్ గౌడ్, వెంకట్ పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందితో మేయర్ జక్క సహపంక్తి భోజనం



మేడిపల్లి, జూలై13 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ నగరపాలక సంస్థ మేయర్ జక్క వెంకట్ రెడ్డి తన డివిజన్లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందికి తన నివాసంలో బోజనాలు ఏర్పాటు చేసి మున్సిపల్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి భోజనం చేశారు.అనంతరం 1వ డివిజన్ సిబ్బందికి దూప్పట్లు, లైట్లు, రెయిన్ కోట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ ఎం.శ్రీనివాస్, మేనేజర్ జ్యోతి, డీఈ కె.శ్రీనివాస్, ఏఈ వినీల్ కుమార్, టీపీఎస్ పావని, ఆర్ వో అనిల్ కుమార్, ఎస్ ఐ జగన్మోహన్, నాయకులు మనోరంజన్ రెడ్డి, నిర్మల, వార్డ్ ఆఫీసర్, వర్క్ ఇన్స్పెక్టర్, శానిటేషన్, వాటర్ వర్క్, ఎలక్ట్రీషియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకేసారి లక్ష వృక్షార్చన దిశగా పీర్జాదిగూడ కార్పొరేషన్



మేడిపల్లి, జూలై13 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 7వ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సారధ్యంలో కార్పొరేషన్ పరిధిలో మొక్కలు నాటే ప్రక్రియ విజయవంతంగా కొనసాగుతుంది.డివిజన్ల వారిగా కార్పొరేటర్లు ఇంటింటికి నిరంతరాయంగా మొక్కల పంపినిని చేస్తూ, హరిత పీర్జాదిగూడ నిర్మాణంలో ప్రజలందరినీ భాగస్వాములను చేస్తున్నారు. అదేవిదంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలొ నిర్మాణం కానున్న రాచకొండ పోలీస్ కమీషనరేట్ ప్రాంగణంలో లక్ష మొక్కలు నాటే బృహద్కార్యానికి శ్రీకారం చుట్టారు.అందుకు కావలసిన మొక్కలను ఇప్పటికే సిద్దంచేశారు. లక్ష వృక్షార్చనకై జరుగుతున్న ఏర్పాట్లను రాచకొండ పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్, మేయర్ జక్క వెంకట్ రెడ్డి పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్ సుభాష్ నాయక్, సి.ఐ అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయిరాం బేకరీలో కార్మికుడు మృతి

బాలాపూర్: (ప్రతినిధి) ప్రజాపాలన : శ్రీ సాయిరాం బేకరీలో కిచెన్ శుభ్రం చేస్తున్న ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు తో మృతి చెందాడు. మీర్ పేట పోలీస్ స్టేషన్ లలోఈ సంఘటన జరిగింది. మీర్ పేట్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా చేవెమ్ల మండలం రోళ్ళ బండ తండ కు చెందిన భానోత్ లక్ష్మణ్ నాయక్ (19) మీర్పేట్ మెయిన్ రోడ్డు న్యూ సర్వోదయ నగర్ కాలనీలలో ఉన్న శ్రీ సాయిరాం బేకరీలో కిచెన్లో పనిచేస్తూ ఉండేవారు. ఆదివారం(11/7/2021) సాయంత్రం ఐదు గంటల 40 నిమిషాలకు మొదటి అంతస్తు లో కుకింగ్ స్టాండ్ పైకి ఎక్కి కిచెన్ శుభ్రం చేస్తూ కింద పడ్డాడు. భానోత్ లక్ష్మణ్ కింద పడి తల వెనుక భాగానికి దెబ్బ తగిలిన వెంబడే బేకరీ ఓనరు 108 వాహనం ద్వారా కాంచన బాగ్ లో ఉన్న అపోలో ఆసుపత్రికి తీసుకెళ్లిన డ్యూటీలో ఉన్నా డాక్టర్ పరీక్షించి మృతి చెందాడని నిర్ధారించారు. అక్కడినుండి ఉస్మానియాకు తీసుకెళ్లారు. బాడీని పోస్టుమార్టం చేసే తల్లిదండ్రులకు అప్పజెప్పడం జరిగిందని తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు 174, 494 సెక్షన్లు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారనీ తెలిపారు.

## రేషన్ బియ్యం పట్టివేత



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన :మీర్పేట్ పోలీస్ సిబ్బంది, ఎస్ వో టి ఎల్ బి నగర్ టీం మీర్పేట్ ఎస్ హెచ్ ఓ ఆదేశాల మేరకు లెనిన్ నగర్ హనుమాన్ టెంపుల్ దగ్గర విధులు నిర్వహిస్తున్న సమయంలో అంతలో రెండు ఆటోలు రావడంతో అనుమానం వచ్చి విధులు నిర్వహిస్తున్న పోలీసులు చెక్ చేయగా అందులో సుమారు 30 బ్యాగులు మొత్తం 13 కింటాలు బియ్యం ఉన్నాయని తెలిపారు. తక్కువ ధరకు కొనుగోలు చేసుకొని ఎక్కువ లాభార్జన కోసం బియ్యాన్ని అమ్ముతున్న వ్యక్తులు 1) సయ్యద్ అస్లాం, 2) అఫ్సర్ హుస్సేన్ , 3) ఎండి ఇమ్రాన్ పై కేసు నమోదు చేసి వాహనం నెంబర్( టీ ఎస్ 11, వై 3181) సీజ్ చేసి మీర్పేట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు మీర్పేట్ ఇన్ స్పెక్టర్ మహేందర్ రెడ్డి తెలిపారు...

## ఆస్పత్రిలో వైద్య పోస్టులు భర్తీ చేయాలి: సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 12, ప్రజాపాలన :జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుర్గం దినకర్, గోడిసెల కార్తీక్ లు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో అనేక సమస్యలు ఉన్నాయని, పరికరాలు ఉన్నప్పటికీ సంబంధించిన అధికారులు లేక పోవడం బాధాకరమన్నారు. ఆస్పత్రిలో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయని, గైనకాలజిస్ట్, జనరల్ సర్జన్, న్యూరో ఫిజీషియన్, ఆర్థోపెడిసియాన్,తో పాటు ఇతర ఖాళీలను భర్తీ చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కోరారు.కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్లూరి మల్లేష్, ఇప్ప ప్రసాద్ లు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యం తోనే పల్లె ప్రగతి పురోగతి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 13, ప్రజాపాలన :: గ్రామాల అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి లో భాగంగా 4 విడత కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధుల సమన్యాయంతో ప్రజల భాగస్వామ్యంతో పనులు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతు వేదికలో జిల్లా అదనపు కలెక్టర్ వరుణ్ రెడ్డితో కలిసి ఆసిఫాబాద్, సిర్పూర్ యు, లింగాపూర్, జైనూర్, కెరమెరి, వాంకిడి, తిర్యాని, మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శి ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె ప్రగతి కార్యక్రమం లో మిగిలి ఉన్న పనులను ఈనెల 23వ తేదీలోపు పూర్తిచేయాలని, పంచాయతీలలో జరిగే ప్రతి పని ప్రజల భాగస్వామ్యంతో వారికి తెలిపి జరిగే విధంగా అధికారులు చొరవ చూపాలని, గ్రామ పంచాయతీలలో సీజనల్ వ్యాధులు వస్తే ఎటువంటి నోటీసులు లేకుండా పంచాయతీ కార్యదర్శులు తొలగించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఖర్చుల వివరాలు విడివిడిగా లేవని ప్రతి ఖర్చుకు సంబంధించి పూర్తి వివరాలతో నివేదిక తయారు చేయాలని, పల్లె ప్రకృతి వనాలలో పిచ్చి మొక్కలు ఉండకుండా చూడాలని, తప్పనిసరిగా స్థాయి సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసి ఆమోదం పొందిన తరువాత నిధులు ఖర్చు చేయాలని అన్నారు. దోమల వృద్ధి నివారించేందుకు పంచాయతీలలో నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ చేయాలని, అన్ని గ్రామ పంచాయతీల లో మార్కెట్ ప్రాంతాలలో, చెత్త లేకుండా చూడాలని, ఎస్సీ, ఎస్టీ, హ్యాభిటేషన్ పై ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీకాంత్, రవి కృష్ణ, రత్నమాల, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మన్నెమ్మ, సంజీవన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కష్ట కాలంలోనూ సంక్షేమానికే ప్రభుత్వం పెద్దపీట

**కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ**



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కల్యాణ లక్ష్మి / షాదిముబారక్ పథకం ద్వారా 28 మంది లబ్దిదారులకు చెక్కుల రూపేణా రూ.28,31,248/- మంజూరైన ఆర్థిక సహాయాన్ని కార్పొరేటర్లు హఫీజ్ పెట్ పూజిత, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్, మంజుల రఘునాథ్ రెడ్డి గారు,ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ శ్రీ.సాయి బాబాలతో కలిసి ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే.ఆరెకపూడి గాంధీ లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, మాదాపూర్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చందనగర్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, లింగంపల్లి డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు విరేశం గౌడ్, పురుషోత్తం యాదవ్, సురేందర్, గణేష్ ముదిరాజ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి

మంచిర్యాల బ్యూరో, జూలై 13, :జిల్లాలో మూగు, చెవిటి దివ్యాంగుల కొరకు ఈ నెల 15 న నిర్వహించనున్న నదరం శిబిరంను అనివార్య కారణాల వలన ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసినట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మీ-సేవ కేంద్రాలలో ఇందు కోసం స్లాట్ బుక్ చేసుకున్న అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి 19వ తేదీన నదరం శిబిరానికి హాజరు కావాలని తెలిపారు.

## సదరం శిబిరం ఈ నెల 19కు వాయిదా

**జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి**

మంచిర్యాల బ్యూరో, జూలై 13, :జిల్లాలో మూగు, చెవిటి దివ్యాంగుల కొరకు ఈ నెల 15 న నిర్వహించనున్న నదరం శిబిరంను అనివార్య కారణాల వలన ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసినట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మీ-సేవ కేంద్రాలలో ఇందు కోసం స్లాట్ బుక్ చేసుకున్న అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి 19వ తేదీన నదరం శిబిరానికి హాజరు కావాలని తెలిపారు.



## పదకొండవ పిఆర్సి ప్రకారం వేతనాలు చెల్లించాలి

**మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దేవన బోయిన బాపు**

మంచిర్యాల జూలై 13 ప్రజా పాలన ప్రతినిధి:జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఎన్ హెచ్ ఎం స్కీమ్ లో పని చేస్తున్న సిబ్బందికి పదకొండవ పిఆర్సి ప్రకారం జీతాలు పెంచాలని జిల్లా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ( ఐ టి యు సి) అధ్యక్షులు దేవన బోయిన బాబు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో నిరసన తెలిపి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజీవో నంబర్ 510 ప్రకారం జీతాలు పెరగని సిబ్బందికి న్యాయం చేయాలని కోరుతూ జిల్లా వైద్య శాఖ అధికారి కి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి అనుబంధ సంఘం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ రాష్ట్ర అధ్యక్షుడు రామ రాజేష్ కన్నా, అధ్యక్షుడు దాసు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశం గడువు పెంపు

**జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్**

మంచిర్యాల బ్యూరో,జూలై 13, ప్రజాపాలన:బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో 2021-22 విద్యా సంవత్సరానికి గాను 3, 5, 8 తరగతులలో ప్రవేశం కోసం దరఖాస్తుల స్వీకరణకు గడువు జూలై 20వ తేదీ వరకు పెంచడం జరిగిందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో దరఖాస్తులు ఉచితంగా లభిస్తాయని, అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను జూలై 20వ తేదీ సాయంత్రం 5 గం?ల లోగా కార్యాలయంలో అందించవలసి ఉంటుందని తెలిపారు. విద్యార్థులు తెలుగు / ఆంగ్ల మాధ్యమము ఎంపిక చేసుకోవచ్చని, 3వ తరగతిలో 22 సీట్లు, 5వ తరగతిలో 11 సీట్లు, 8వ తరగతిలో 11 సీట్లు మొత్తం 44 సీట్లు ఉన్నాయని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయలకు మించి ఉండరాదని తెలిపారు. జూలై 29వ తేదీ ఉదయం 11 గం?లకు కార్యాలయం నందు లాటరీ పద్దతిన విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని, అభ్యర్థులు దరఖాస్తుతో పాటు కుల, ఆదాయ, బోనఫైడ్, నివాస ధృవీకరణ పత్రములు సంబంధిత తహశిల్దార్చే జారీ చేయబడినవి సమర్పించవలసి ఉంటుందని తెలిపారు., ఇతర వివరాలకు పని వేళల యందు కార్యాలయంలో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## బోనాల జాతరలో ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మేయర్ సామల కార్పొరేటర్ గుర్రాల



మేడిపల్లి, జూలై13 (ప్రజాపాలన ప్రతినిధి) బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టెలిఫోన్ కాలనీలో మేయర్ సామల బుచ్చి రెడ్డి ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లి అమ్మవారి బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల జాతరలో 24వ డివిజన్ కార్పొరేటర్ గుర్రాల రమ వెంకటేష్ యాదవ్ పాల్గొని మేయర్ సామల బుచ్చిరెడ్డితో కలిసి ఎల్లమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ సామల బుచ్చిరెడ్డి కార్పొరేటర్ గుర్రాల రమ వెంకటేష్ యాదవ్ ను శాలువాతో సత్కరించారు.



ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 14, జులై 2021

# దేశీయ వినియోగంతోనే అభివృద్ధి

భారత్ దేశీయమార్కెట్ చిన్నదే కనుక సత్వర, సమగ్ర ఆర్థికాభివృద్ధికి ఎగుమతులపై దృష్టిని కేంద్రీకరించడం తప్పనిసరి అని ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు (సీఈఏ) అరవింద్ సుబ్రమణియం అన్నారు. జాతీయ వనరులను మన సొంత ప్రజల వినియోగానికి ఉపయోగించడం 'దేశీయ వినియోగం' కాగా అవే వనరులను విదేశీయుల వినియోగానికి సమకూర్చడం 'ఎగుమతులు' కిందకు వస్తుంది. ఇది ఎవరూ కొట్టివేయలేని, తిరస్కరించలేని సత్యం. దేశీయ వినియోగం పెరుగుదల లేదా మన ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల సుసాధ్యమేనన్న ఆశాభావం మన మాజీ సీఈఏ మహాశయునిలో ఏ కోశానా కన్పించడం లేదు! సరే, అరవింద్ సుబ్రమణియం వాదననుసరించి ఎగుమతులకు ప్రాధాన్యమిచ్చే విషయాన్ని పరిశీలిద్దాం. ఇటీవలికాలంలో మన ఎగుమతుల రికార్డును పరిశీలిస్తే అదేమంత మంచిశకునంగా కన్పించడం లేదు. ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ అంక్టాడ్ (యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవెలప్‌మెంట్) తాజా నివేదిక ఏమి వెల్లడించిందో చూడండి. 2021 మొదటి త్రైమాసికంలో చైనా ఎగుమతులు, 2019లో అదే త్రైమాసికంలో జరిగిన వాటి కంటే 25 శాతం అధికంగా ఉన్నాయి. మరి ఇదే కాలంలో దక్షిణాసియా ఎగుమతులు 2 శాతం తగ్గాయి! 'ఇందులో భారత్‌దే పెద్ద వాటా' అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఎగుమతుల విషయంలో మన రికార్డు అధ్వాన్నంగా ఉండడానికి ప్రధాన కారణం మన ప్రభుత్వోద్యోగుల పెత్తందారీతనం, అక్రమార్జన ఆరాటమేనని నేను విశ్వసిస్తున్నాను. ప్రస్తుత ప్రభుత్వం ఎగుమతుల రంగంలో ఆన్‌లైన్ సదుపాయాలను ప్రవేశపెట్టడాన్ని ఎగుమతిదారులు ప్రశంసిస్తున్నారు. అదే సమయంలో, సంబంధిత ప్రభుత్వోద్యోగులు నిరంకుశంగా వ్యవహరిస్తూ తమను నానా వేధింపులకు గురి చేస్తున్నారని కూడా వారు వాపోతున్నారు. ముంబైకి చెందిన ఒక ఎగుమతిదారు తన అవస్థలను నా వద్ద వెళ్ళబోసుకున్నాడు. ఆయన తనకు వచ్చిన ఆర్డర్ల ప్రకారం ఒక నిర్దిష్ట సరుకును నిర్దిష్ట తేదీలోగా పంపించవలసి ఉంది. కంటైనర్ సకాలంలోనే ఓడరేవుకు చేరింది. అయితే కస్టమ్స్ అధికారి దానికి వెంటనే అనుమతి నివ్వలేదు. ఆ కంటైనర్‌లోని ప్రతి సరుకు, ఎగుమతిదారు వెల్లడించిన విధంగా 25 కిలోల బరువు ఉందా లేదా అనే విషయాన్ని ధ్రువీకరించుకోవాల్సిఉందని ఆ అధికారి ఖండితంగా చెప్పాడు. అందుకు కనీసం రెండురోజుల వ్యవధి పడుతుంది. ఈ జాప్యం వల్ల దిగుమతిదారుకు గడువు లోగా ఆ సరుకు అందదు. వ్యాపార నిబంధనల ప్రకారం ఎగుమతిదారు భారీ జరిమానా చెల్లించవలసివస్తుంది. దీంతో గత్యంతరం లేక ఆ ఎగుమతిదారు రూ.50 వేలు లంచంగా ఇచ్చి ఆ సరుకు రవాణాకు అనుమతి సాధించుకున్నాడు. అవినీతిపరులైన అధికారులను తొలగించి నిజాయితీపరులకు పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం చేపట్టిన చర్యలను అదే ఎగుమతిదారు ప్రశంసించాడు. అయితే ఈ సానుకూల మార్పు ఉన్నతస్థాయిలో మటుకు మాత్రమే జరిగింది గానీ, కిందిస్థాయిలో విస్తృతంగా ఉన్న అవినీతి నిర్మూలనకు తోడ్పడలేదు. దేశీయ వినియోగం ఆర్థికవ్యవస్థ అభివృద్ధికి దోహదం చేయదని మాజీ సీఈఏ అరవింద్ సుబ్రమణియం గట్టిగా అభిప్రాయపడుతున్నారు. నిజంగానే మన ఆర్థికవ్యవస్థ వృద్ధిరేటు 2014 నుంచి ఏటా తగ్గిపోతుండగా సెన్సెక్స్ అంతకంతకూ పైకి ఎగబాకుతోంది. అర్థికవ్యవస్థ మొత్తంగా సంకోచిస్తుండగా అందులో భాగమైన బడా పారిశ్రామికవేత్తలు మరింతగా సంపద్వంతులవుతున్నారు. ఆర్థికరంగంలో ఈ వైరుధ్యానికి కారణం ప్రస్తుత ప్రభుత్వం అమలుపరచిన ఆర్థికవిధానాలే నని చెప్పక తప్పదు. పెద్దనోట్ల రద్దు చిన్న పరిశ్రమలను చావుదెబ్బ తీసింది. తమ వ్యాపార కార్యకలాపాలను పూర్తిగా నగదు రూపేణా నిర్వహించుకోవడమే వాటి మనుగడకు విఘాతమయింది. నోట్లరద్దు దుష్ప్రభావాల నుంచి పెద్ద పరిశ్రమలు తప్పించుకున్నాయి. వస్తు సేవల పన్ను (జీఎస్టీ) దేశమంతటినీ ఒకే మార్కెట్‌గా మార్చివేసింది. అయితే ఈ అపూర్వ మార్పు వల్ల అంతర్ రాష్ట్ర వాణిజ్యంలో ఉన్న పెద్దపరిశ్రమలు మాత్రమే లబ్ధి పొందాయి. ఎక్కడైనా ఒకటే పన్ను చెల్లించే సదుపాయంతో అవి తమ ఉత్పత్తులను దేశంలో ఎక్కడికైనా సత్వరమే రవాణా చేయగలుగుతున్నాయి. జీఎస్టీకి ముందు బడా పారిశ్రామికవేత్తలు 'సి'ఫార్మ్ పొందడానికి చాలా సమస్యల నెదుర్కొనే వారు. అలాగే ఆక్ట్రాయి (రవాణా పన్ను) విషయంలో ప్రభుత్వాధికారులతో ఎడతెగని సంప్రతింపులు జరపవలసివచ్చేది. కేవలం సొంత రాష్ట్రానికి పరిమితమైన చిన్న పరిశ్రమలు అప్పట్లో పెద్ద పరిశ్రమలతో పోటీ పడగలిగేవి. జీఎస్టీతో ఈ పరిస్థితి మారిపోయింది. హరిద్వార్‌లో కర్టెన్‌లను ఉత్పత్తి చేసే ఒక వ్యాపారికి ఉత్తరాఖండ్ మార్కెట్‌లో ఎటువంటి అవకాశాలు లేకుండా పోయాయి. సూరత్‌కు చెందిన ఒక వ్యాపారి జీఎస్టీ పుణ్యమా అని తాను ఉత్పత్తి చేసే కర్టెన్‌లను ఉత్తరాఖండ్‌కు తేలిగ్గా రవాణా చేస్తుండడంతో హరిద్వార్ వ్యాపారి తీవ్రంగా నష్టపోయాడు. జాతీయ రహదారుల అభివృద్ధిలో ప్రభుత్వం పెట్టిన భారీ పెట్టుబడులు కూడా ఇటువంటి ప్రభావాన్నే చూపుతున్నాయి. పెద్ద పరిశ్రమల కంటే చిన్న పరిశ్రమలు ఆ హైవేలను తక్కువగా ఉపయోగించుకుంటున్నాయి. తమ సరుకులను మార్కెట్‌కు రవాణా చేసేందుకు అవుతున్న వ్యయం చిన్నపరిశ్రమలకు స్వల్పస్థాయిలో మాత్రమే తగ్గగా పెద్ద పరిశ్రమలకు మరింత ఎక్కువగా తగ్గింది. చిన్న పరిశ్రమలు మనుగడ కోల్పోవడం వల్ల ఉద్యోగిత తగ్గిపోయింది. ఫలితంగా దేశీయ మార్కెట్‌లో డిమాండ్ కొరవడింది. ప్రభుత్వం అన్ని రంగాలలో సమస్యల నెదుర్కొంటోంది. ప్రభుత్వోద్యోగుల పెత్తందారీతనం వల్ల ఎగుమతులు తగ్గిపోయాయి. ప్రభుత్వం అమలుపరిచిన ఆర్థిక విధానాలవల్ల దేశీయ మార్కెట్ కుదేలయిపోయింది. ప్రభుత్వోద్యోగులను అదుపు చేయడమనేది చాలాకష్టం. ఎందుకంటే అధికారంలోకి వచ్చిన ప్రతి రాజకీయ పార్టీ కూడా అనివార్యంగా ఉద్యోగిస్వామ్య వ్యవస్థపైనే ఆధారపడుతుంది. దేశీయ ఆర్థికవిధానాలను మార్చుకోవడమే చాలా సులభతరం. మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెట్టే పెట్టుబడుల దిశ మారాలి. మెట్రోపాలిస్‌లకే పరిమితం కాకుండా చిన్న పట్టణాల అభివృద్ధికి అగ్ర ప్రాధాన్యమివ్వాలి. చిన్న పట్టణాలలో రహదారులను ఇతోధికంగా మెరుగుపరిచి విద్యుత్‌ను అవిరామంగా సరఫరా చేయాలి. ప్రభుత్వ విధానాలలో ఇటువంటి మార్పులు జరగని పక్షంలో మన ప్రజల జీవనప్రమాణాలు మెరుగుపడవు. ఎగుమతులకు ప్రాధాన్యమిచ్చే విధానాలు విదేశీయులకు మాత్రమే తోడ్పడతాయి.

# మహనీయులని స్మరిద్దాం!

మహాత్మా గాంధీ తన ఆత్మకథలో తన బలహీనతలనిగురించి వివరించారు. ప్రతి మనిషిలో కొన్ని బలాలు, మరికొన్ని బలహీనతలు ఉంటాయి.ఒక మనిషి తనకున్న బలహీనతలని ఏ విధంగా అధిగమించాడనే విషయంపైనే అతని విజయం ఆధారపడి ఉంటుంది. ఒక వ్యక్తి యొక్క జీవిత చరిత్రలోఇదే ముఖ్యమైన విషయం.ఆ వ్యక్తి యొక్క ఆలోచనలు సమాజానికి ఏ మేరకు ఉపయోగపడ్డాయో అనేది కూడా కీలక విషయంగా చెప్పుకోవాలి.మహనీయుల గురించి సమాచారం తెలుసుకోవాలంటే మనకి వికీపీడియాలో దొరుకుతుంది. ఇందులో పూర్తిసమాచారం దొరకకపోయినామనకి కొంత అవగాహన కలుగుతుంది. అయితే గొప్పగొప్ప వ్యక్తుల యొక్క వ్యక్తిత్వాన్ని వికీపీడియాలో దొరికే సమాచారం ఆధారంగాఅంచనా వేయలేము.దేశం కోసం ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగం చేశారు. వారిలో కొందరు పేరు ప్రతిష్టలు ఆశించలేదు.మరికొందరి చరిత్ర రికార్డ్ అవ్వలేదు. ఇంకొందరికితగిన గౌరవం దక్కలేదు. నిన్నమొన్నటి వరకు సావిత్రి బాయి పూలే గురించి బాహ్య ప్రపంచానికి పెద్దగా తెలియదు.రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ కి కూడా 1990 తర్వాతే గుర్తింపు వచ్చింది.భారత దేశం నా మాతృభూమి ప్రతిజ్ఞ రచయితపైడిమర్రి వెంకట సుబ్బారావుకి సరైన గుర్తింపు లభించలేదు.చరిత్రలో ఎందరో బహుజన వైతాళికులు గొప్ప గొప్పపనులు చేశారు.వీరి చరిత్ర పెద్దగా రికార్డ్ అవ్వలేదు.దేశానికి అనేకమందిముస్లిం యోధులు తమ అమూల్యమైన సేవలు అందించారు.ప్రముఖ రచయిత సయ్యద్ నజీర్ అహ్మద్ అనేకమంది ముస్లిం యోధుల గురించి రాసారు.ఇటీవల ఆయన దేశ తొలితరం ఉపాధ్యాయిని షేక్ ఫాతిమా బేగం గురించి రాశారు.కథ, కవిత, నవల తదితర ప్రక్రియలకి ఎక్కువగా పురస్కారాలు ఇస్తుంటారు.వీటిపై తరచుగా పోటీలు నిర్వహిస్తుంటారు.సాహిత్యం లో అన్ని ప్రక్రియలు ముఖ్యమైనవే. అయితే జీవిత చరిత్రలు రాసేటప్పుడు రచయిత కొంత అదనపు శ్రమ తీసుకోవాలి. సమాచారం కచ్చితంగా ఉండాలి. ఫోటోల సేకరణ మరొక ఎత్తు.జీవిత చరిత్రలలో సృజనాత్మకత తక్కువగా ఉండదని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.జీవిత చరిత్ర అనేది రాబోయే తరాలకిఆదర్శంగా ఉంటే చాలు. విద్యార్థులకి స్ఫూర్తిదాయకంగాఉండాలి. అనేకమంది గొప్పవారు కూడా వారికంటే ముందుతరంలో ఉన్న గొప్పవారి గురించి చదివి స్ఫూర్తి పొందినవారే.ఇటువంటి స్ఫూర్తి నేటి తరాలకు అవసరం.అందుకు జీవిత చరిత్రలని రాసేవారిని ప్రోత్సాహించాలి. వారికి తగు రీతిలో గౌరవాన్ని ఇవ్వాలి. లేనట్లయితే గాంధీ కంటే గాడ్సే గొప్పవాడని నమ్మే వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుంది.స్వాతంత్రం వచ్చి వచ్చే ఏడాదికి 75 ఏళ్ళు అవుతుంది. దేశంలో ఎంతో మంది మహనీయులు,సంఘ సంస్కర్తలు, గొప్ప రచయితలు, శాస్త్రవేత్తలు జన్మించారు.వీరిలో కొందరికే తగిన గౌరవం లభించింది.చరిత్ర విస్మరించిన గొప్పవారిని స్మరించుకోవడానికి ఇంతకంటే మంచి సందర్భం మరొకటి ఉండదు.అందుకోసంజీవిత చరిత్రల రచయితలని ప్రోత్సాహించాలి.మహనీయుల పేరుతో పురస్కారాలు ఏర్పాటు చేయాలి.ప్రభుత్వాలుఅమలు చేస్తున్న పథకాలకి వారి పేర్లు పెట్టాలి.మహనీయుల జీవిత చరిత్రలని విద్యార్థులకి ఉచితం గా అందించాలి.అప్పుడే వారికి మనం ఘనమైన నివాళి అర్పించినట్లౌతుంది.

యం. రామ్ ప్రదీప్
తిరువూరు,9492712836

# నదీ జలాల రావణ కాష్టం కేంద్రం పుణ్యమే



రాష్ట్ర విభజన చట్టంసెక్షన్ 85 (1) ప్రకారం రెండు రాష్ట్రాలు అవతరించిన 60 రోజుల లోపల గోదావరి కృష్ణా నదీ యాజమాన్య బోర్డులను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయవలసి వుంది. గోదావరి, కృష్ణా నదులపై గల ప్రాజెక్టుల ఆపరేషన్‌కు చెందిన అడ్మినిస్ట్రేషన్ రెగ్యులేషన్ మైన్‌టైన్ కోసం బోర్డులను ఏర్పాటు చేసి నోటిఫై చేయవలసి వుంది. ఇంత వరకు ఈ నదీ యాజమాన్య బోర్డులను కేంద్రం నోటిఫై చేయలేదు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదం ఈ దశకు చేరడానికి ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం కట్టుకున్న పుణ్యం ఎక్కువగా వుంది. రాష్ట్ర విభజన చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేసి వుంటే ఈ ఉద్రిక్తతలు ఇంత మోతాదులో వుండేవి కావు. గోదావరి కృష్ణా నదీ జలాల పంపిణీ ప్రాజెక్టుల నిర్వహణ తదితర వివాదాంశాలపై రాష్ట్ర విభజన చట్టంలో ఎట్టి అరమరికలు లేకుండా స్పష్టత వుంది. కాని కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన నాటి నుండి ఉద్దేశ పూర్వకంగానే రెండు రాష్ట్రాల మధ్య ఒక్క సాగునీటి ప్రాజెక్టుల అంశంలోనే కాకుండా ఇతర పలు అంశాలను నానబెడుతూ చిచ్చు రగుల్చుతోంది. రాష్ట్ర విభజన చట్టం సెక్షన్లు 84, 85, 86 తో పాటు 11వ షెడ్యూల్ లో గోదావరి కృష్ణా నదీ యాజమాన్య బోర్డులు, వాటి విధుల గురించి స్పష్టత ఇచ్చారు. సెక్షన్ 85 (1) ప్రకారం రెండు రాష్ట్రాలు అవతరించిన 60 రోజుల లోపల గోదావరి కృష్ణా నదీ యాజమాన్య బోర్డులను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయవలసి వుంది. గోదావరి, కృష్ణా నదులపై గల ప్రాజెక్టుల ఆపరేషన్‌కు చెందిన అడ్మినిస్ట్రేషన్ రెగ్యులేషన్ మైన్‌టైన్ కోసం బోర్డులను ఏర్పాటు చేసి నోటిఫై చేయవలసి వుంది. అంటే చట్టబద్ధత కల్పించ వలసి వుంది. అంతేగాని ఏ రాష్ట్రమైనా అభ్యంతరం చెబితే నోటిఫికేషన్ నిలుపుదల చేయాలని చట్టం లోని ఏ సెక్షన్ లోనూ లేదు. కాని తెలంగాణ అడ్డు చెబుతూ వుందని ఇంత వరకు ఈ నదీ యాజమాన్య బోర్డులను కేంద్రం నోటిఫై చేయలేదు. ఏడేళ్లు గడచి పోతున్నా కేంద్ర ప్రభుత్వం ఈ వివాదాలకు చట్ట పరంగా తెర దించేందుకు రెండు యాజమాన్య బోర్డులను ఎందుకు నోటిఫై చేయలేదు? బోర్డుల పరిధి నిర్ణయించనందున సెక్షన్ 85(3)లో పేర్కొన్న ముఖ్యమైన అంశాన్ని అయాచితంగా త్రిశంకుస్వర్గం లోనికి నెట్టేశారు. సెక్షన్ 85 (2) ప్రకారం గోదావరి యాజమాన్య బోర్డును తెలంగాణ లోనూ కృష్ణా నదీ యాజమాన్య బోర్డును ఆంధ్రప్రదేశ్ లోనూ ఏర్పాటు చేయవలసి వుంది. ఇప్పటికీ రెండు బోర్డులు హైదరాబాద్ లోనే వున్నాయి. ఇటీవల కృష్ణా బోర్డు ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుకు అంగీకారం కుదిరినా కృష్ణా నదికి ఎటువంటి సంబంధం లేని వైజాగ్ లో ఏర్పాటుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిర్ణయించారు. కృష్ణా జలాల్లో న్యాయ పరమైన వాటా లేదని ఆందోళన చేస్తున్న రాయలసీమ వాసులకు వైజాగ్ లో నెలకొల్పేందుకు తీసుకున్న నిర్ణయం పుండుపై కారం రాసినట్లయింది. మరో ముఖ్యమైన అంశమేమంటే రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 85 (3) మేరకు గోదావరి కృష్ణా నదుల యాజమాన్య బోర్డులు స్వయం ప్రతిపత్తి సంస్థలు (అటానమస్ బాడీలు) గా కేంద్ర ప్రభుత్వ అధీనంలో వుండి కేంద్రం జారీ చేసే ఆదేశాలు అమలు చేయవలసి ఉంది. సెక్షన్ 85 (3)లో బోర్డులు అటానమస్ బాడీలుగా పేర్కొన్నారే గాని ఎక్కడ కూడా కేంద్రం నోటిఫై చేసిన తర్వాత స్వయంప్రతిపత్తి గల సంస్థలుగా వుంటాయని పేర్కొనలేదు. మరో ఆశ్చర్యకరమైన అంశమేమంటే సెక్షన్ 85 (7) మేరకు కేంద్ర బలగాలను యాజమాన్య బోర్డులకు రక్షణగా ప్రాజెక్టుల వద్ద కేంద్ర ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదు? తెలంగాణ ఎలాగూ మొండిగా వెళుతోంది. తుదకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వివాదం ముదిరిన తరువాత ఇటీవల ఒక లేఖలో పేర్కొన్నది. మొన్న వైసిపి నేత విజయసాయిరెడ్డి కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఇప్పటి వైసిపి ప్రభుత్వం ఇంతవరకు సెక్షన్ 85 (7)ను విస్మరించాయి. ప్రాజెక్టుల వద్ద తమ తమ పోలీసు బలగాలను మోహరించడంలో చూపుతున్న చొరవ చట్ట పరంగా వున్న అవకాశాన్ని ఉపయోగించుకొనేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవ చూపలేదు. గోదావరి కృష్ణా నదీ యాజమాన్య బోర్డులు రోజువారీ రెండు నదులపై గల రిజర్వాయర్ల అజమాయిషీ సందర్భంగా సెంట్రల్ ఇండిస్టియల్ సెక్యూరిటీ ఫోర్స్ రక్షణ కలిగి వుండాలని సెక్షన్ 85(7) చెబుతోంది. సెక్షన్ 85(1) మేరకు నోటిఫై తో సంబంధం లేకుండా ఈ సెక్షన్ అమలు చేయవచ్చు. ఏడేళ్లు గడచి పోయినా కేంద్రం ఈ సెక్షన్ ను అమలు చేయలేదు. ఈ ఏడేళ్ల కాలంలో రెండు దఫాలు ఇరు రాష్ట్రాల పోలీసులు ప్రాజెక్టుల వద్ద మోహరించినా కేంద్రం చోద్యం చూస్తున్నదే తప్ప చట్టపరంగా వున్న వెసులుబాటును ఉపయోగించి కేంద బలగాలను ఎందుకు మోహరించడం లేదు? అంతేకాదు. సెక్షన్ 85 సబ్ సెక్షన్ (8)(2) కూడా నదీ జలాల పంపిణీ గురించి స్పష్టత ఇచ్చింది. ఈ రోజు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ గాని కేంద్ర మంత్రి షెకావత్ గాని ఈ అంశాల్ని పరిగణన లోనికి తీసుకోవడం లేదు. ఈ సెక్షన్ ఏం చెబుతుందంటే 1956 అంతర్ రాష్ట్ర జల వివాద చట్టం సెక్షన్ 3 కింద నియమింప బడిన ట్రిబ్యునల్ తీర్పు అమలులో వుంటే దాని మేరకే ఆయా రాష్ట్రాలకు నదీ జలాలను పంపిణీ చేయవలసి వుంది. ఇదే అంశాన్ని 11వ షెడ్యూల్‌లో పొందు పరిచారు. అంటే కృష్ణా నదీ జలాలకు చెందిన బచావత్ ట్రిబ్యునల్ తీర్పు గోదావరికి చెందిన గోదావరి ట్రిబ్యునల్ తీర్పు ఇప్పుడు అమలులో వున్నాయి. కాగా రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 కూడా ఈ అంశంలో స్పష్టత ఇచ్చింది. రాష్ట్ర విభజన నాటికి ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు జరగకుండా నీరు మిగిలి వుంటే రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని నీటి ఎద్దడి రోజుల్లో రెండు రాష్ట్రాల మధ్య ప్రోటోకాల్ నిర్ణయించాలని వుంది. ఇక్కడ గమనంలోనికి తీసుకోవలసిన అంశమేమంటే బచావత్ ట్రిబ్యునల్ ప్రాజెక్టుల వారీగా చిన్న నీటి వనరులతో సహా పంపకం చేసింది. ఆ మేరకే ఆంధ్రప్రదేశ్‌కు 512 టియంసి లు తెలంగాణకు 299.99 లుగా వున్నాయి.రాష్ట్ర విభజన చట్టంలో నదీ జలాల పంపిణీ గురించి ఇంత స్పష్టత వుంది. విద్యుదుత్పత్తి చేయడానికి సంబంధించి 11వ షెడ్యూల్‌లో స్పష్టత వుంది. నీటి కొరత ఏర్పడిన రోజుల్లో విద్యుత్ ఉత్పత్తి కన్నా సాగు నీటికి ప్రాధాన్యత ఇవ్వాలని, తాగునీటికి ఇబ్బందులు వుంటే సాగునీటికి రెండవ ప్రాధాన్యత ఇవ్వాలని వివరంగా పేర్కొన్నారు. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం నిర్వహణలో నదీ యాజమాన్య బోర్డులతో నిర్వర్తించవలసి వుండగా గాలికి వదలి పెట్టింది. గత అక్టోబర్ లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో సుప్రీంకోర్టులో వున్న కేసు వెనక్కి తీసుకొంటే కృష్ణా నదీ జలాల తిరిగి పంపిణీకి కేంద్ర మంత్రి షెకావత్ మాట ఇచ్చారని, ఆ మేరకు కేసు వెనక్కి తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. న్యాయ పరంగా ఇది ఎలా చెల్లుబాటు అవుతుంది? ప్రస్తుతం బచావత్ ట్రిబ్యునల్ అవార్డు అమలులో వుంది. పైగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ అవార్డు 2013లో వెలువడగానే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసి నోటిఫై కాకుండా స్టే తెచ్చింది. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ అవార్డు ప్రస్తుతం త్రిశంకుస్వర్గంలో వుంది. తెలంగాణ తన కేసు వెనక్కి తీసుకున్నా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వేసిన కేసు, తదుపరి ఆంధ్రప్రదేశ్ వేసిన కేసు సుప్రీంకోర్టులోనే వున్నాయి. ఇవి తేలే వరకు వేచి వుండకుండా తెలంగాణ కేసు వెనక్కి తీసుకున్నంత మాత్రాన మూడవ ట్రిబ్యునల్‌ను కేంద్రం ఎలా నియమిస్తుంది? ఆంధ్ర ప్రదేశ్ ఇప్పటి వరకు నదీ జలాల వివాదాల అంశంలో కోర్టుల మెట్లెక్కకుండా సామరస్యం పాటిస్తూ వుంటే...మూడవ ట్రిబ్యునల్ నియమించే అవకాశం తోసిపుచ్చలేము. ఈ అంశం ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి కేంద్రానికి లేఖ రాశారు. దానివలన ప్రయోజనం లేదు. ఇక్కడ గమనించవలసిన అంశమేమంటే గత అక్టోబర్ లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిపాదన చేసినప్పుడు కేంద్ర మంత్రి కేసు వెనక్కి తీసుకుంటే ట్రిబ్యునల్ నివేదించుతామని చెప్పిన సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఏమన్నారు? అప్పుడే డిసెంట్ నోట్ పెట్టారా? రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు చెందిన మినిట్స్ బహిర్గతం చేయవలసి వుంది.

## ఉప్పల్లో బోనాలకు ముందస్తు ఏర్పాట్లు



మేడిపల్లి, జూలై13 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ డివిజన్లో బోనాల దృశ్య ముందస్తు ఏర్పాట్లను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి చేస్తున్నారు. ఉప్పల్లోని మహాంకాళి ఆలయ ప్రాంతంలో ఒపెన్ డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉండడం వలన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి డ్రైనేజీ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టారు.డివిజన్లోని మిగతా ఆలయాల వద్ద కూడా ఇదే తరహాలో సమస్యలు లేకుండా చర్యలు చేపట్టనున్నట్టుగా రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ వసంత, మహంకాళి లక్ష్మణ్, నరేష్, గుమిడెల్లి రాజు, మహంకాళి వంశీ ,పాలడుగు లక్ష్మణ్ ,రాజేందర్ ,రాఘవేందర్ ,సుమన్ హనుమంతు ,మెనంపల్లి ఆండాళమ్మ ,నాగరాజ్ ,బాలాచారి ,హరి గౌడ్ జీతు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



వేడిపల్లి, జూలై 13 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర పీసీసీ చీఫ్, మల్కాజిగిరి ఎంపీ రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రేవంత్ రెడ్డి టీపీసీసీ చీఫ్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి సారిగా కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి కలిశారు.వీరితోపాటు కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు వేం నరేందర్ రెడ్డి ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ మీద నిరుపేదలకు భరోసా



బాలాపూర్, జులై 13, ప్రజాపాలన ప్రతినిధి: నిరుపేదల ప్రజలకు ఆపన్నహస్తం గా మారిన సీఎం రిలీఫ్ ఫండ్ అని కార్పొరేటర్ లతో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల గూడ 40వ డివిజన్ కార్పొరేటర్ గడ్డమీది రేఖ లక్ష్మణ్ ముదిరాజ్ సమక్షంలో 60 వేల చెక్కును ఆ డివిజన్ నివాసులైన చిట్టాల ప్రేమ్ సాగర్ రెడ్డి(43) తండ్రి రంగారెడ్డి ప్రస్తుతం హాస్పిటల్ లో క్యాన్సర్ తో చికిత్స పొందుతున్న చిట్టాల ప్రేమ్ సాగర్ రెడ్డి భార్య జయకు మంగళవారం నాడు మంత్రి నివాసం నందు ఆ డివిజన్ స్థానిక కార్పొరేటర్ భర్త సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...... తెలంగాణ నిరుపేద ప్రజలకు ఆపన్నహస్తం గా మారిన సీఎం సహాయనిధి చెక్కు ల మీద పూర్తి నమ్మకం ఉందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పొందినందుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ భర్త గడ్డమీది లక్ష్మణ్ ముదిరాజ్, బాధితులు పాల్గొన్నారు.

### కృష్ణ రైలుబండి నుంచి ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రగాయాలైన వ్యక్తిని హాస్పిటల్ కు తరలించిన 108 సిబ్బంది



బోనకల్, జులై 13, ప్రజాపాలన ప్రతినిధి:మోటమర్రి రైల్వే స్టేషన్ పరిధిలో ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి ట్రైన్డ్ నుండి జారిపడి రెండు కాళ్లు నుజ్జు నుజ్జు అయినాయి.ప్రమాదానికి గురైన వ్యక్తి పేరు %బాఎ%. బాబు సుభాని ఇతని వయస్సు 26 సంవత్సరాలు ఇతని స్వగ్రామం ఎర్రుపాలెం. ఏర్రుపాలెం నుండి కృష్ణ ఎక్స్ప్రెస్ ట్రైన్ లో ఖమ్మం వెళుతుండగా మోటమర్రి రైల్వేస్టేషన్ లో ట్రైన్ లో నుండి కాలుజారి కింద పడిపోవడంతో అతని తలకి మరియు రెండు కాళ్ల క్రింది భాగంలో పాదం దగ్గర తెగిపోవడంతో రక్తస్రావం లో పడి ఉన్న అతని కోసం స్టేషన్ లో ఉన్న వ్యక్తులు 108కు సమాచారం ఇవ్వడంతో బోనకల్ నుండి 108 అంబులెన్సు సంఘటన స్థలానికి చేరుకొని అతనికి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గజ్జలకొండ శివ నాగేశ్వరరావు పైలెట్ కన్నెపోగు మణికుమార్ ప్రధమ చికిత్స అందిస్తూ అతనిని ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఇతని వివరాలు మధిర %+తీజూ జూశీశ్రీఅఎవ% వారికి తెలిచేయడం జరిగింది.

### దుకాణాలకు కేటాయించిన స్థలంలోనే కూరగాయల విక్రయాలు జరపాలి:మున్సిపల్ కమిషనర్ జంపాల రజిత



బెల్లంపల్లి జూలై 13 ప్రజాపాలన ప్రతినిధి : రోడ్ల మీద కూరగాయల విక్రయాలు చేయరాదని వారికి కేటాయించిన స్థలాల్లోనే దుకాణాలు ఏర్పాటు చేసుకొని అమ్మకాలు జరపాలని బెల్లంపల్లి మునిసిపల్ కమిషనర్ జంపాల రజిత అన్నారు. మంగళవారం నాడు స్థానిక కూరగాయల మార్కెట్ లోని పలు సమస్యలపై వార్డ్ కౌన్సిలర్ కొమ్ముల సురేష్ విజ్ఞప్తి మేరకు సందర్శించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రహదారుల ఇరువైపుల కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయాలు చేస్తే, వాహనాల, పాదాచారుల, రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ప్రమాదాలు కూడ జరిగే అవకాశం ఉందని కావున వారికి కేటాయించిన స్థలాల్లోనే కూరగాయల విక్రయాలు జరపాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జంపాల రజిత, బెల్లంపల్లి పట్టణ ఒక టౌన్ ఎస్ఐ రాములు, వార్డ్ కౌన్సిలర్ కొమ్ముల సురేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ సుధాకర్, కూరగాయల వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం... గీత కార్మికులకు శాపం...

**ఈత మొక్కల పంపిణీలో తీవ్ర జాప్యం**

**చెరువులు, కుంట కట్టల పైన కానరాని ఈత మొక్కలు**



మెట్ పల్లి, జూలై 13 (ప్రజాపాలన ప్రతినిధి): వచ్చదనాన్ని పెంపొందించడమే కాకుండా గీత కార్మికులకు ఉపాధి పెంచడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈత మొక్కలను పంపిణీ చేయాలని నిర్ణయించగా స్థానిక అధికారుల నిర్లక్ష్యం కారణంగా గీత కార్మికులకు శాపంగా మారింది. నానాటికి ఈతవనం తగ్గి ఉపాధి కోల్పోయి గౌడన్న భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో వారికి ఉపాధిని మరింత పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈతమొక్కల పంపిణీకై ఆదేశాలు జారీచేసింది. మిషన్ కాకతీయ పనులలో భాగంగా చెరువులు, కుంట కట్టలను వెడల్పు చేసినప్పుడు వాటి కట్టలపైన ఇరువైపుల హరితహారంలో భాగంగా ఈత చెట్లను నాటాలని సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు. మెట్ పల్లి డివిజన్ పరిధిలోని ఆయా మండలాల్లోని చెరువులు, కుంటల కట్టలపైన అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈత మొక్కలు కనబడిన దాఖలాలు లేవు. గత హారితహారం సమయంలో ఈతముక్కలను పంపిణీ చేసిన నర్సరీలలో మొక్కల పెంపకాలపై తగిన శ్రద్ధ తీసుకోలేదని తెలుస్తోంది. కాగా పంపిణీ చేసిన మొక్కలు ఒకటి లేదా రెండు ఆకులు ఉన్న మొక్కలను పంపిణీ చేయడం వలన వాటి పెంపకం గౌడన్నకు తలనొప్పిగా మారుతోంది. అయితే గత సంవత్సరం మాదిరిగా ప్రస్తుత హరితహారంలో ఒక ఈత మొక్క కూడా పంపిణీ చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. అధికారులు చొరవ చూపించని ఎడల రానున్న రోజుల్లో కట్టలపైన ఈతముక్కల నాటకపోతే గీత కార్మికుల జీవితం మరింత ప్రశ్నార్థకం కానుంది.

**కట్టలపై కానరాని ఈత చెట్లు**

సీఎం కేసీఆర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్న కారణంగా ఈత మొక్కల పెంపకం సక్రమంగా జరగడం లేదు. ఇప్పటివరకు మొక్కలు నాటడంలో అధికారులు విఫలమయ్యారు. కొన్ని చోట్ల మొక్కలు నాటిన వాటి సంరక్షణ గాలికి వదిలేయడం వలన ఫలితం లేకుండా పోతోంది.

**నర్సరీలలో మొక్కల పెంపకం పై నిర్లక్ష్యం**

నాణ్యమైన ఈత మొక్కలను వన నర్సరీల్లో పెంపకంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఆ సమయంలో మొక్కలు రెండు ఆకులు లేదా మూడు కంటే ఎక్కువ పెరుగుదల లేకపోవడంతో వాటిని పెంచడంలో గౌడన్నలకు తల నొప్పిగా మారుతుంది. కొంత ఎదిగిన చెట్లను పంపిణీ చేస్తే బాగుంటుందని వారు కోరుతున్నారు.

**భూములు చదును చేస్తూ చెట్లను తొలగిస్తున్న రైతులు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలతో వ్యవసాయం లాభసాటిగా మారటంతో గత కొన్ని సంవత్సరాలుగా బీడు భూములుగా ఉన్న వాటిని రైతులు చదును చేసి పంటలు పండిస్తున్నారు. ఈ భూమి చదును చేసే క్రమంలో రైతుల భూములలో ఉన్న ఈత చెట్లను తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడడంతో వారు తొలగిస్తున్నారు. దీంతో చెట్లు తగ్గిపోయి గీత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. అలాగే అప్పుడప్పుడు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని చెట్లు దగ్ధమై ఉపాధి ప్రశ్నార్ధకం అవుతుంది.

**గౌడన్న కు ఏది భరోసా**

గీత కార్మికుల వృత్తిలో ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో కార్మికులు వలసబాట పడుతున్నారు. అక్కడ అనేక ఇబ్బందులు ఎదుర్కొని స్వదేశానికి తిరిగి వచ్చినవారు ఎందరో ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు నాణ్యమైన మొక్కలు పంపిణీ చేయాలని అలాగే ప్రభుత్వ భూములలో ఈత మొక్కలు నాటి ఉపాధి అవకాశాలు మెరుగు పరిచి తమకు భరోసా కల్పించాలని వారు కోరుకుంటున్నారు.

## శ్రీ నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



భద్రాచలం టౌన్ ప్రజా పాలన ప్రతినిధి :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం లోనిశ్రీ నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో శ్రీ అహోబిల మఠం లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు స్వచ్ఛందంగా వచ్చి సుమారు 32 మంది భక్తులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని రక్త దానాన్ని చేసినారు భద్రాచల శ్రీ అహోబిల మఠం ప్రధాన అర్చకులు కృష్ణ చైతన్య స్వామి ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రారంభించారు రక్తదాన అనంతరం భద్రాచలం లోని యాచకులకు సుమారు 100 మంది కి మరియు యాత్రికులకు అన్నప్రసాదాన్ని అందించడం జరిగింది. అనంతరం పట్టణం లోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు అనాధలకు బట్టలు నిత్యవసర సరుకులు బియ్యము పప్పులు ఖర్చులకు నగదును అందించినారు ఈ కార్యక్రమం అనంతరం శ్రీ అహోబిల మఠం ప్రధాన అర్చకులు కృష్ణచైతన్య మాట్లాడుతూ స్వామివారి జన్మదిన సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల లో శ్రీ నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో 66 ప్రాంతాలలో అన్న ప్రసాద వితరణ వస్త్ర దానం జరుగుతుంది అని అదేవిధంగా భద్రాచలం లో స్వామి వారి జన్మదినం రోజున 32 మంది ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వారికి రక్తదానం చేయడం వందమందికి అన్నప్రసాద వితరణ చేయడం అనాధ ఆశ్రమం వారికి నిత్యవసర సరుకులు అందించడం చాలా ఆనందంగా ఉందని ఈ కార్యక్రమాన్ని శ్రీ నృసింహ సేవా వాహిని సభ్యుల సహకారంతో నిర్వహించామని తెలియజేశారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ కరోనా విపత్కర సమయంలో అనేకమందికి రక్తం దొరకక ఇబ్బందులు పడుతున్నారని ఇటువంటి సందర్భంలో శ్రీ నృసింహ సేవా వాహిని వారు 32 మందికి రక్తాన్ని అందించడం చాలా గొప్ప కార్యక్రమమని ప్రభుత్వ వైద్యులు తెలియజేశారు.

## కళ్యాణ లక్ష్మి నిరుపేదల పెళ్లికి మనోస్థైర్యం



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన న్యూస్: కళ్యాణ లక్ష్మి నిరుపేదల పథకమని కార్పొరేషన్ మేయర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 85 మంది( 85,09,860 రూపాయలు) లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, బాలాపూర్ మండల ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యుల చేతులమీదుగా సోమవారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ..... కల్యాణ లక్ష్మీ పథకం నిరుపేదల పథకం అని అన్నారు. సీఎం కేసీఆర్ నేరుగా లబ్ధిదారులకు చేరేలా చేయడం వారి దూరదృష్టికి నిదర్శనం అని అన్నారు. కల్యాణలక్ష్మీ పథకం నిరుపేదల పెళ్ళికి మనోస్థైరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, డీఇ అశోక్ రెడ్డి, ఏఈ బీక్కు నాయక్, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, కార్పొరేటర్లు, పెద్ద బావి శోభ ఆనంద్ రెడ్డి, స్వప్న జంగారెడ్డి, సం రెడ్డి వెంకట్ రెడ్డి, తోట శ్రీధర్ రెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, దడిగా శంకర్, ఇంద్రసేన, ముత్యాల లలితా కృష్ణ, బొద్ర మో ని రోహిణి రమేష్, పద్మ ఐలయ్య యాదవ్, మాధురి వీర కర్ణ రెడ్డి, శివ కుమార్, భారతమ్మ కొమరయ్య, పవన్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణులు అందరూ పార్టీ సిస్టమ్ లో కొనసాగాలి



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన న్యూస్: ప్రతి చోట బిజెపి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణ అన్నారు. బాలాపూర్ మండలం బాలాపూర్ నివాసులైన బీజేపీ సీనియర్ నాయకుడు మాజీ సింగిల్విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి మంగళవారం నాడు బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు డీ.కే అరుణ హైదరాబాదులో ఉన్న స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ సమీకరణాల పరిస్థితులు పై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రతి చోట బిజెపి గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా పని చేయాలన్నారు. ఎన్నికలలో టిక్కెట్టు ఎవరికి అనేది పార్టీ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. అందరూ పార్టీ సిస్టమ్ లో కొనసాగాలన్నారు. పార్టీకి త్యాగం చేసి, అభివృద్ధికి ప్రజాసేవలో ఉన్న వారికి పెద్దపీట తప్పక ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మహేష్, ఏం ప్రభాకర్ రెడ్డి, కె వెంకట్ రెడ్డి, ఇతరులు పాల్గొన్నారు.

### సింగరేణిలో పిల్లలకు కారుణ్య నియామకాల కోసం ముందస్తు ఇంటర్వ్యూ లు నిర్వహించిన డి జి యం ధన్ పాల్ శ్రీనివాస్ పర్సనల్ వెల్ఫేర్ గడ్డం సిఎస్.ఆర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం, జూలై 13 ,ప్రజా పాలన, ప్రతినిధిసింగరేణి కార్పొరేట్ పరిధిలోని మెయిన్ హాస్పటల్ ,సెంట్రల్ వర్క్ షాపు , ఫ్లోరేషన్ ,మొదలగు డిపార్ట్మెంట్ ల లో పనిచేసి ,వివిధ అనారోగ్య కారణాలతో మెడికల్ ఇన్ వ్యాలీ డెషన్ అయినా లేదా సర్వీస్ లో ఉండి చనిపోయినసింగరేణఉెయుల పిల్లలకు చేపట్టే కారుణ్య నియామకాల కోసం ముందస్తు నిర్వహించే ఇంటర్వ్యూ కు మంగళవారం హెడ్ఆఫీస్ నందు శ్రీ దన్ పాల్ శ్రీనివాస్ పర్సనల్ వెల్ఫేర్ అండ్ సిఎస్ ఆర్ ఆధ్వర్యంలో శ్రీ సునీల్ కుమార్ ఎస్ ఆర్ పి ఓ సంబంధిత డిపార్ట్మెంట్ అధికారుల సమక్షంలో లో మాజీ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఇంటర్వ్యూ నిర్వహించామని తెలిపారు

## నకిలీ కల్తీ ప్రతి విత్తనాలను సరఫరా చేస్తున్న నేరస్తుల పై పి.డి యాక్ట్ నమోదు: బెల్లంపల్లి రూరల్ సీఐ కె,జగదీశ్



బెల్లంపల్లి జూలై 13 ప్రజా పాలన ప్రతినిధి:కల్తీ నకిలీ పత్తి విత్తనాలు అక్రమంగా సరఫరా చేస్తూ రైతులను మోసం చేస్తున్న బిరుదు బానేష్ ,దుర్గం వెంకటేష్, లపై పీడీ యాక్ట్ నమోదు చేసినట్లు బెల్లంపల్లి రూరల్ సిఐ కే, జగదీష్ తెలిపారు.మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాళ్ల గురజాల, నెన్నల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని బొప్పారం గ్రామానికి చెందిన బిరుదు బానేశ్ ను తాళ్ల గురజాల గ్రామానికి చెందిన దుర్గమ్ వెంకటేష్ లను కల్తీ నకిలీ పత్తి విత్తనాలను రైతులకు అక్రమంగా సరఫరా చేస్తూ మోసాలకు పాల్పడుతున్న అక్రమ వ్యాపారస్తు లపై రామగుండము పోలీస్ కమిషనర్ పీ.డీయాక్ట్ ఉత్తర్వులు జారీచేసారని. పోలీస్ కమిషనర్ జారీ చేసిన పీ.డీ యాక్ట్ నిర్బంద ఉత్తర్వులను నిందితులకి అందజేసి అనంతరం చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించడమైనదని ఆయన తెలిపారు.నకిలీ ప్రతి విత్తనాలను సరఫరా చేస్తూ రైతులు నష్టపోవడానికి కారణమవుతున్న ఇలాంటి సంఘవిద్రోహ శక్తులను కఠినంగా శిక్షించడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తు నేరస్తులపై పీడీ యాక్ట్ అమలు చేయుటకు కృషి చేసిన బెల్లంపల్లి ఏ సి పి రహెమాన్ను , బెల్లంపల్లి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ జగదీష్ను ,తాళ్ల గురజాల ఎస్ఐ సమ్మయ్యను, నెన్నెల ఎస్ఐ రమాకాంత్ లను సిపి సత్యనారాయణ అభినందించినట్లు ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఓ సముద్రం లాంటిది



. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు, జులై 13, ప్రజా పాలన, ప్రతినిధి: వైరా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మాలోత్ మంగీలాల్ నాయక్..జూలూరుపాడు, కాంగ్రెస్ పార్టీ అనేది ఒక సముద్రం లాంటిది దేశానికి ఎందరో నాయకులు తయారు చేసిన పార్టీ అని అటువంటి చరిత్ర గల పార్టీని మండలంలో ఖాళీ అయిందని వ్రాయడం ఎంతవరకు సబబు అని కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు మాలోత్ మంగీలాల్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ఎన్నో పోరాటాలు చేసి దేశ చరిత్రను కీర్తింప చేసేలా ఎన్నో ఏళ్ళు పాలన సాగించిన చరిత్ర గల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అలాంటి పార్టీ నీ ఒక్కరు ఇద్దరు వీడినంత అంతమాత్రాన కాంగ్రెస్ ఖాళీ అయిందని వార్తలు రాయడం అవివేకానికి నిదర్శన మనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఎప్పుడూ బ్రతికే ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోవడం కాంగ్రెస్ పార్టీ యొక్క పరిపాలన ప్రజలకు ఇప్పుడు గుర్తుకు వస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి కారణం కూడా కాంగ్రెస్ పార్టీయేనని అలాంటి పార్టీని పట్టుకొని ఖాళీ అయ్యిందని రాతలు రాయడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు.అసలు ఆ పత్రిక మనుగడలో ఉందో లేదో ఎవరికీ తెలియదని అలాంటి పత్రికల్లో వార్తలు వచ్చిన అంతమాత్రాన కాంగ్రెస్ పార్టీ కి ప్రజల్లో ఉన్న ఆదరాభిమానాలు ఎప్పటికీ తగ్గవని ఇలాంటి తప్పుడు రాతలు రాస్తే చట్టపరమైన చర్యలకు వారు బాధ్యులు అవుతారని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో టిపిసిసి నూతన అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.రానున్న రోజుల్లో దేశంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన పేర్కొన్నారు..

# అభివృద్ధి పథంలో వెంకటాపూర్ తండా

**53 లక్షల నిధులతో సిసి, బిటి రోడ్లు**

**కౌన్సిలర్ గా గెలిచిన తొలి దఫాలోనే అభివృద్ధి పనులు**

**ఆరవ వార్డు కౌన్సిలర్ రత్లావత్ చందర్ నాయక్**



వికారాబాద్ జూలై 13 ప్రజాపాలన బ్యూరో : తాను గెలిచిన వార్డును ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలనే సంకల్పం బలం ఉండాలి. అందుకు తగ్గట్టుగా సాధించాలనే వట్టుదలతో ముందుకు సాగాలి. అధికారుల, రాజకీయ అధినాయకత్వం అండదండలు కూడా పుష్కళంగా తోడవ్వాలి. కౌన్సిలర్ గా గెలిస్తే వార్డును అభివృద్ధి చేస్తాననే హామీని నెరవేర్చగలడు. అలుపెరుగని కృషితో అధికారుల, రాజకీయ అధినాయకత్వ మెప్పును పొంది వార్డు అభివృద్ధికి నిధులు రాబట్టుకోగలడు. ఆ కోవలోని వ్యక్తే వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ తండాకు చెందిన 6వ వార్డు కౌన్సిలర్ రత్లావత్ చందర్ నాయక్. మంగళవారం మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ నాగేందర్ రెడ్డి, కౌన్సిలర్ రత్లావత్ చందర్ నాయక్, రవినాయక్ ల సమక్షంలో సిసి రోడ్డు నిర్మాణానికి కొలతలను తీసుకున్నారు.

53 లక్షలతో సిసి, బిటి రోడ్ల నిర్మాణం : 14వ ఆర్థిక నిధులు : 10 లక్షల నిధులతో జగదాంబ దేవాలయం నుండి కల్వర్టు వరకు 120మీ. పొడవు 18ఫీట్ల వెడల్పు గల సిసి రోడ్డు నిర్మాణపు పనులు చేపట్టనున్నారు. 5లక్షల నిధులతో ఎన్నేపల్లిలో హైదరాబాద్ మేయిన్ రోడ్డు నుండి హాషం ఇంటి వరకు, టేలర్ ఇంటి నుండి సలీమ్ ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. 10లక్షల నిధులతో విశ్రాంత ఎంఆర్ఓ ఇంటి నుండి విజయ్ ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం పనులు పూర్తయ్యాయి. 12 లక్షల నిధులతో విశ్రాంత ఎంఆర్ఓ ఇంటి నుండి పెద్దమ్మ గుడి వరకు బిటి రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. 5 లక్షల నిధులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి రాములు ఇంటి వరకు, 5 లక్షల నిధులతో మైనారిటీ స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేశారు.

నాలుగు తండాలకు ఒకే స్మశాన వాటిక నిర్మాణం : సర్వే నంబర్ 92లో గల 30 గుంటల ప్రభుత్వ భూమిని కలెక్టర్ ఆదేశానుసారం ఎంఆర్ఓ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ లో తీర్మాణం చేసి వైకుంఠధామం నిర్మాణానికి స్థలం కేటాయించారు.

త్వరలో కల్వర్టు నిర్మాణం : 6 లక్షల 14వ ఆర్థిక నిధులతో కల్వర్టు నిర్మాణపు పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. మొత్తం 53 లక్షల నిధులతో వెంకటాపూర్ తండా, ఎన్నేపల్లిలో అభివృద్ధి పనులు చేపట్టామని కౌన్సిలర్ రత్లావత్ చందర్ నాయక్ వివరించారు.

## వట్టి వాగు ప్రాజెక్ట్ నీటిని సద్వినియోగం చేసుకోవాలి:జెడ్పీటిసి అరిగెల నాగేశ్వర్ రావు



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 13, ప్రజాపాలన ప్రతినిధి:జిల్లాలోని ఆసిఫాబాద్, రెబ్బెన, మండలాల రైతులు వట్టివాగు ప్రాజెక్టు నీటిని సద్వినియోగం చేసుకోవాలని తెరాస రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఆసిఫాబాద్ జెడ్పీటిపి అరిగెల నాగేశ్వర్ రావు, ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ లు అన్నారు. మంగళవారం రైతులు, అధికారులతో కలిసి ప్రాజెక్టు ఎడమ, కుడి, కాలువల ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నారు. వట్టి వాగు ప్రాజెక్టు ద్వారా రెండు మండలాలలో 24 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ప్రాజెక్టు కాలువలకు మరమ్మతులు చేయించి ప్రాజెక్టు కింద సాగు అవుతున్న అన్ని భూములకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. వీరి వెంట రెబ్బెన జడ్పిటిసి సంతోష్, సర్పంచులు దినకర్, బాబురావు,ఇరిగేషన్ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాలి: కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి, జూలై13 (ప్రజాపాలన ప్రతినిధి) :నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదనీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పేర్కొన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్లోని విహారిక కాలనీలో ప్రతి ఇంటికి 6మొక్కల పంపిణీ చేశారు. మొక్కల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కమిషనర్ శ్రీనివాస్ పాల్గొని కాలనీ వాసులకు మొక్కల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ను హరితవనంగా మార్చడానికి కమిటీ సభ్యులు, కాలనీల పెద్దలు, మహిళ మణులు, కాలనీ వాసుల సహకారంతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సునీల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, రాజేశ్వరి,సత్యనారాయణ, మహేందర్, యాదగిరి రామకోటి, రవీందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, లక్ష్మ రెడ్డి, మోహన్ రెడ్డి, మధు,విజయ్,రాజేందర్,మారుతి,రాజు నాయక్,మహేష్, శివరాజ్, సంతోష్ రెడ్డి, సత్యం చారి, శేఖర్ రెడ్డి మరియు కాలనీ వాసులకు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి...

**మున్సిపల్ చైర్ పర్సన్ రణవేని సుజాత సత్యనారాయణ**



మెట్ పల్లి, జూలై 13 (ప్రజాపాలన ప్రతినిధి) : సమాజంలో పారిశుద్ధ కార్మికులు ప్రజలకు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని మెట్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రణవేని సుజాత సత్యనారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు ఒక చెద్దర్, రెండు ఎల్ఈడీ బల్బులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి పారిశుద్ధ కార్మికులు నిరంతరం కృషి చేస్తారని అన్నారు. అదేవిధంగా పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సహకారంతో పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ప్రతి వార్డు లో సిసి రహదార్ల నిర్మాణం, పారిశుద్ధ్యం లోపించకుండా మురికి కాలువల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నెల నీటిని సరఫరా చేయడానికి అవసరమైన కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు హరితహారం లో భాగస్వాములు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి అని కోరారు. రాష్ట్రంలోనే మెట్ పల్లి మున్సిపాలిటీకి ప్రత్యేక గుర్తింపు సాధించడానికి కలిసికట్టుగా పని చేద్దామన్నారు. ఇందుకు ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వార్డు కౌన్సిలర్లు అంగడి పురుషోత్తం, బంగారు కాళ్ళ కిశోర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు పన్నాల మాధవ రెడ్డి, నాయకులు భీమనాతి సత్యనారాయణ, బర్ల రమేష్, నవాబ్, ఎనగందుల శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, సానిటరీ ఇన్స్ పెక్టర్ అక్షయ్ కుమార్, సిబ్బంది ముజీబ్, రమేష్, ధర్మేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ జూలై 13 ప్రజాపాలన బ్యూరో : పల్లె, పట్టణ ప్రగతి ద్వారా గ్రామాలు, పట్టణాలు చాలా వరకు శుభ్రం చేసుకోవడం జరిగిందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాలలో మురుగు నీరు నిలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమల వృధి ఎక్కువగా ఉంటుందన్నారు. తప్పనిసరిగా ప్రజలందరూ కాచి వడపోసిన నీటిని తాగాలన్నారు. ఈ సీజన్ లో ప్రజలు వర్షం నీటిలో తడవకుండా జాగ్రత్త వహించాలి మరియు ఏవైనా అనారోగ్య లక్షణాలు కనబడితే వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ప్రభుత్వం వైద్యపరీక్షల కోసం ప్రజల పై భారం పడకుండా ముందుగానే మన జిల్లా కేంద్రంలో లిడయాగ్నొస్టిక్ సెంటర్లి ను ప్రారంభించిందని గుర్తు చేశారు. అన్ని రకాల సీజనల్ వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం లిఫీవర్ సర్వేలి రెండో భాగం నిర్వహించి ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తుందన్నారు. ప్రజలు కలుషితమైన ఆహారాన్ని, నీటిని తీసుకోరాదని హితవు పలికారు.

## కౌశిక్ రెడ్డి స్థాయి మరిచి మాట్లాడకు: టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు



మెట్ పల్లి, జూలై 13 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డిని హుజురాబాద్ కు చెందిన పాడి కౌశిక్ రెడ్డి విమర్శించడం సహించరాని విషయం అని తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ముందస్తు శాసనసభ ఎన్నికల్లో హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వకపోతే కౌశిక్ రెడ్డి అనే వ్యక్తి ఎవరు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇచ్చి గుర్తింపు ఇచ్చినది అని, కానీ ఇప్పుడు టీఆరెఎస్ నాయకులకు తొత్తుగా మారి కేసీఆర్, కేటీఆర్ లు ఇచ్చే డబ్బులకు అమ్ముడు పోయిన వ్యక్తి అని విమర్శించారు. అలాంటి కోవర్ట్ కౌశిక్ రెడ్డి పోరాటయోధుడు అయిన రేవంత్ రెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదని, ముందు కౌశిక్ రెడ్డి తన స్థాయి ఏమిటో తెలుసు కోవాలని కృష్ణారావు అన్నారు. పాడి కౌశిక్ రెడ్డి కోవర్ట్ కౌశిక్ అయ్యాడని కృష్ణారావు విమర్శించారు. ఇలాంటి విమర్శలు మానుకోవాలని అన్నారు.

## మొక్కలతోనే పర్యావరణ సమతుల్యత

**– లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పోలీస్ శ్రీనివాస్**



మెట్ పల్లి, జూలై 13 (ప్రజాపాలన ప్రతినిధి) : మొక్కలతోని పర్యావరణం అనమతుల్యత సాధ్యమవుతుందని మెట్ పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పోలీస్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వెంకటేశ్వర దేవాలయం వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సబ్బని చంద్రశేఖర్, కోశాధికారి మర్రి భాస్కర్, చెర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, మహాజన్ నర్సింహులు, దొంతుల రాజ్ కుమార్, ఇల్లేందుల శ్రీధర్, రాకేష్, మహాజన్ శివకుమార్, ఇల్లేందుల కిషన్, ముద్దం ప్రసాద్, తిరుమల చారి, కోట విజయ్ కుమార్, ప్రసాద్, ముత్యం, ఆనంద్, గుంటుక అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## యువ మోర్చా ఆధ్వర్యంలో నిరుద్యోగుల ర్యాలీ



ఇబ్రహీంపట్నం, జూలై 13 (ప్రజాపాలన ప్రతినిధి): మండలంలోని భారతీయ జనతా పార్టీ యువ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేవైయం మండల అధ్యక్షులు బోడ నవీన్ రెడ్డి, ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన నిరుద్యోగ గర్జన ర్యాలీలో పాల్గొన్నారు. రాష్ట్రంలో భర్తీ చేయాల్సిన రెండు లక్షల ఉద్యోగాల భర్తీకై ఉద్యోగ ప్రకటన వెంటనే విడుదల చేయాలిని సీఎం కేసిఆర్ ప్రకటించినట్టు రెండవ సారి అధికారం లోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రం లో ఉన్న నిరుద్యోగులకు తక్షణం నిరుద్యోగ భృతి ని చెల్లించాలి అని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల బీజేవైయం కార్యదర్శి బోడ రాజు, గన్నారపు వంశీ, దళిత మోర్చా ఉపాధ్యక్షులు, చాట్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి భరోసా...



సారంగాపూర్, జులై 13 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ పెంబట్ల గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త పురాణం రాజేశం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా మంగళవారం రోజున వారీ కుటుంబాన్ని పరామర్శించి వారి పిల్లల భవిష్యత్తు కోసం 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సారంగాపూర్ మండల్ బీజేపీ అధ్యక్షుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ అందజేశారు. ఇద్దరి పిల్లల చదువుల కోసం ఎటువంటి సహాయం చేయడానికైన కూడ వెనకడుగు వేసేది లేదని తెలిపారు. పెంబట్ల ఆటో యూనియన్ మిత్రులు 13 వేలు రేచపల్లి ఆటో యూనియన్ 2 వేలు మొత్తం 20 వేల రూపాయలను పోస్ట్ ఆఫీసులో పిల్లల పేరిట జమచేశారు. ఈ కార్యక్రమంలో తోట సంతోష్ మధు తెలు నరేశ్ బొడ్డుపెల్లి శేఖర్ చంద్ర శేఖర్ వెంకటేష్ సంతోష్ ప్రశాంత్ పాల్గొన్నారు.

## మెట్ పల్లిలో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



మెట్ పల్లి, జూలై 13 (ప్రజాపాలన ప్రతినిధి): ఇన్నిరోజులు పార్టీలో ఉండి, నీతి మాలిన రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ బహిష్కృత నేత కౌశిక్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా అన్నారు. మంగళవారం పట్టణంలో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కౌశిక్ రెడ్డి తన స్థాయిని మర్చిపోయి టిఆర్ఎస్ నుంచి మెప్పు పొందడానికి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిని, రాష్ట్ర పార్టీ ఇన్చార్జ్ మాణిక్ ఠాగూర్ను, పార్లమెంట్ ఇన్చార్జి పొన్నం ప్రభాకర్ను విమర్శిస్తున్నాడన్నారు. టిఆర్ఎస్ వాళ్లు చెప్పినట్టు వాళ్ళు ఇచ్చే స్క్రిప్ట్ ను కౌశిక్ రెడ్డి విలేకర్ల ముందు చదువుతున్నాడని ఎద్దేవాచేశారు. టిఆర్ఎస్ నాయకులు చేతున్న ఇలాంటి నీతిమాలిన రాజకీయాలను ప్రజలు విశ్వసించరని అన్నారు. హుజురాబాద్ లో పొన్నం ప్రభాకర్ గౌడ్ పోటీ చేస్తారన్న ప్రచారం చేయడం అతని అవివేకానికి నిదర్శనమన్నారు. పొన్నం ప్రభాకర్ పలుమార్లు పోటీ చేయనని చెప్పినప్పటికీ ఆయనను విమర్శించడానికి తప్పు పడుతున్నామన్నారు. పొన్నం ప్రభాకర్ అండతోనే ముందుకు వెళ్లి మళ్లీ ఆయనే విమర్శించడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనమన్నారు. పిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు తీసుకుని ఐదు రోజులు అవుతుందని, ఇక హుజురాబాద్ పై దృష్టి పెట్టి ఎన్నికల్లో గెలవడానికి సమావేశాలు ఏర్పాటు చేస్తారని ముందే తెలుసుకొని ముందు జాగ్రత్తగా అధికార పార్టీ వైపు తన స్వార్థం కోసమే అడుగులు వేస్తూ రేవంత్ రెడ్డిని, పొన్నం ప్రభాకర్ ను, మాణిక్యను విమర్శించడాన్ని తప్పుబడుతున్నామన్నారు. వెంటనే కౌశిక్ రెడ్డి వారికి క్షమాపణ చెప్పాలని అన్నారు. మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి కాంగ్రెస్ పట్టణ వైస్ ప్రెసిడెంట్ రాజారాం బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేశ్వర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆగ బాలయ్య రఫీక్ యూత్ నాయకులు కోటగిరి చైతన్య మహమ్మద్ అవేజ్ జుబేర్ అశోక్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓ.వి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేదు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |

## బౌద్ధం - సోషలిజం

# సోషలిజం అంటే ఏమిటి?



- బి ఎస్ రాములు
సెల్: 8331966987

(ఎనిమిదవ భాగం)

**భారతదేశాన్ని ఏలిన శూద్రులు:**

భారతీయ చరిత్ర శూద్ర దృక్పథం అనే గ్రంథంలో భారతీయ చరిత్ర నిర్మాతలు శూద్రులే అని, భారతీయ రాజులు, చక్రవర్తులు తొలుత శూద్రులు, అతిశూద్రులే అని విస్తారంగా వివరించడం జరిగింది. శూద్రుల, అతిశూద్రులే సమస్థ సంపదలను, సేవలను, నైపుణ్యాలను అభివృద్ధి పరిచారు. బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు అనే మూడు వర్ణాలవారు సంపద భోక్తలే తప్ప, ఎన్నడూ సంపద సృష్టించలేదు. భారతదేశంలో బ్రాహ్మణిజం చేసిన బాప్టిజం వల్ల రాజులు, చక్రవర్తులు క్షత్రియులుగా కనపడ్డారు గానీ నిజానికి వారిలో చాలామంది శూద్రులు, గిరిజనులే. బ్రాహ్మణిజం భావజాల ఆధిక్యత ఆధారంగా సమాజంపై ఆధిక్యత చెలాయించడం హెచ్చుగా సాగింది. వాళ్ళు రాజగురువులుగా, మంత్రులుగా సలహాలిచ్చి రాజుల్ని నడిపే స్థానాల్లో ఉండేవారు. నేటి మాటల్లో చెప్పాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సెక్రెటేరియట్లు, ప్రభుత్వ శాఖలు వారు కైవసం చేసికొనేవారు. బ్యూరోక్రసీ ప్రభుత్వ యంత్రాంగంలో శూద్రులు, అతి శూద్రులు పట్టు సంపాదించడం యొక్క ప్రాధాన్యతను అంబేద్కరు గుర్తించారు.

**బుద్ధుడు ఒక గిరిజనుడు:**

బుద్ధుడు ఒక గిరిజనుడు, జానపదుడు. బుద్ధుడు జీవించిన కాలం జనపదాల కాలం. ఆనాటికి రాజ్యాలు, పెద్ద రాజ్యాలు రూపుదిద్దుకోలేదు. శతాబ్దాలుగా బౌద్ధం నాయకత్వంలో క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు, గిరిజనులు కలిసి తెచ్చిన విప్లవమైతే, భక్తి ఉద్యమాలు, ఇస్లాం, క్రైస్తవం, సిక్కు ధర్మ స్వీకారాలు శూద్రుల నాయకత్వంలో తెచ్చిన విప్లవాలు. ముఖ్యంగా ఈనాడు బీసీ గ్రూపులకు చెందిన కులాలు వీటన్నిటిలోనూ నాయకత్వం వహించాయి.

**శూద్ర విప్లవాలు:**

భక్తి ఉద్యమాల రూపంలో అన్యమత స్వీకారం రూపంలో సాగిన శూద్ర విప్లవాలు భారతదేశంలోని ఆయా జాతుల భాషలను ఎన్నోరెట్లు అభివృద్ధి పరిచాయి. భారతీయ భాషల వికాసానికి మొదట బౌద్ధ విప్లవం, అటు తర్వాత శూద్ర విప్లవాలు ఎనలేని సేవ చేశాయి. మౌఖిక, జానపద, గేయసాహిత్యంలో శూద్ర విప్లవాలు తెచ్చిన అభివృద్ధిని చూసి తమ పద్యాల్లో తెలుగుతనం, వగైరా తెచ్చి పెట్టుకోవడం అవసరం అయింది.

**అధికారాన్ని ఆశ్రయించుకుని బతికే వర్ణాలు:**

శూద్ర విప్లవాలు పారిశ్రామిక విప్లవంగా ఎదగాల్సినవి. అవి అసంపూర్తిగా మిగిలిపోయాయి. శూద్రుడైన జ్యోతిబాపూలే చరిత్ర క్రమాన్ని కొనసాగిస్తూ అవర్ణ విప్లవానికి బీజాలు వేశాడు. అంబేద్కర్ నాయకత్వం రావడంతో బహుజన విప్లవాలు ఆధునిక భారతదేశంలో కొత్త మలుపు తీసుకున్నాయి. అంబేద్కర్ బౌద్ధం స్వీకరించాడు. తద్వారా గిరిజనుల నాయకత్వంలో పుట్టిన బౌద్ధ సోషలిజం దళితుల నాయకత్వంలోకి మారినట్టయింది.

భారతదేశంలో సాగిన క్షత్రియ, శూద్ర అవర్ణ విప్లవాలలో మూడింటి లోనూ బ్రాహ్మణులు ఒక వర్గంగా విప్లవద్రోహుల పాత్ర నిర్వహించారు. ఫలితాలు వచ్చే సమయంలో చేరి నాయకత్వం చేజిక్కించుకుని లాభపడ్డారు. నాశనం చేశారు. అయితే బ్రాహ్మణులు కొందరు వ్యక్తులుగా ప్రగతిశీల పాత్ర నిర్వహించిన మాట వాస్తవం.

అధికారాన్ని ఆశ్రయించుకొని బతకడం బ్రాహ్మణిజానికి వెన్నతో పెట్టిన విద్య. అధికారంలోకి వచ్చే శూద్ర, గిరిజన, అతిశూద్ర రాజులను ఆశ్రయించి వారి కులాన్ని ఉన్నతీకరించారు. ఉదాహరణకు మౌర్యుడు, అశోకుడు, శాతవాహనులు, కాకతీయుల, పల్లవులు, చాళుక్యులు, విజయనగర రాజులు, రెడ్డి రాజులు, శివాజీ అందరూ శూద్రులే. వారిని క్షత్రియులుగా బ్రాహ్మణులు పేరు పెట్టారు. తద్వారా అగ్రకులీకరణ జరిగి వారు పుట్టి పెరిగిన కులాల్తో సంబంధాలు తెగిపోయేవి. కులంతో విడిపోయిన రాజును తమ మాటల్తో, చేతల్తో బ్రాహ్మణులు గెలుచుకోవడం తేలికయింది. దీనివల్ల ప్రజలకు చాలా నష్టం జరిగింది. ఇటీవల నాయకులుగా ఎదిగిన శూద్రులను యిదే పద్ధతిలో మార్క్సిజం పేరిట మరోపేరిట అగ్రకులీకరణ జరిపి వారు పుట్టి పెరిగిన కులాల్తో మమతానుబంధాలు తెగ్గిడుతున్నారు. కులంతో విడిపోయిన శూద్ర నాయకులను తమ మాటల్తో రాతల్తో అగ్రకులాలు గెలుచుకోవడం తేలికయింది.

**శూద్రులను వెనక్కి నెట్టి...:**

పెట్టుబడిదారీ విధానం ప్రవేశించడంతో అగ్రకులాలు దాని అభివృద్ధి ఫలితాలను సొంతం చేసుకోవడానికి పరుగులు పెట్టారు. అందుకనువుగా తమను తాము సంస్కరించుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. ఆంగ్ల విద్య, విదేశీ సంపర్కం ఇందుకు సహకరించాయి. పెట్టుబడిదారీ విధానంలో శూద్రులు, అతి శూద్రులు వస్తు ఉత్పత్తి పోటీలో నష్టపోయారు. పెట్టుబడిదారీ విధానంతో వేల ఏళ్ళు ఉత్పత్తికి దూరంగా ఉన్న కులాలు కొత్తగా ఉపాధికోసం యాజమాన్యం కోసం ప్రవేశించాయి. తద్వారా శూద్ర, అతిశూద్ర కులాలు బాగా నష్టపోయాయి. వారు తక్కువ స్థాయి గిట్టుబాటు, గౌరవం గల రంగాలకు కుదించబడ్డారు. విదేశీ పెట్టుబడిదారీ విధానం అగ్రకులాలకు వరమైతే ఉత్పత్తి కులాలకు శాపమైంది.

బ్రాహ్మణిజం పెట్టుబడిదారీ ఉత్పత్తి రంగాల్లో ప్రవేశించినా అంతదాకా ఉత్పత్తి రంగంగా ఉన్న శూద్ర, అతిశూద్ర కులాల సామాజిక గౌరవాన్ని ఉన్నతీకరించలేక పోయాయి. అగ్రకులాలకు కులంరీత్యా తెచ్చిన అదనపు సామాజిక గౌరవం అలాగే కొనసాగుతూ వచ్చింది. అందువల్ల ఉత్పత్తి కులాల సామాజిక గౌరవం పెంపుదలకు ఉత్పత్తిలో పాల్గొనే అగ్రకులాలు కృషి చేయాల్సిన అవసరం లేకపోయింది. శూద్రకులాలే ఆ పనికి పూనుకున్నాయి. జ్యోతిబాపులే అందుకొక ప్రతీక.

యూరపు పెట్టుబడి, సరుకులు, వ్యాపారదోపిడీ, యుద్ధాలు పర్యవ సానంగా శూద్ర విప్లవాలు ఆర్థిక, సామాజిక ఉన్నతిని, సంపత్తిని కోల్పో యాయి. దాంతో పెట్టుబడిదారీ వ్యవస్థగా, పెట్టుబడిదారులుగా, నైపుణ్యంగల కార్మికులుగా, సైంటిస్టులుగా ఎదగాల్సిన శూద్ర విప్లవాలు అంతర్ముఖత్వం తాలూకు భక్తి ఉద్యమాలుగా కుదించుకుపోయాయి. వాళ్ళు విదేశీదాడులను, దోపిడీని, సరుకులను నిరోధిస్తూ బతుకుకోసం పెనుగులాడే స్థాయికి కుదించుకుపోయారు. మధ్యయుగాల్లో పెరిగిన ఉత్పత్తిని, సంపదను హిందూ, ముస్లిం రాజులు, ప్రజలు గుళ్ళు, గోపురాలకు, రాళ్ళురప్పలకు, యుద్ధాలకు గానాభజానాలకు, కోటగోడలకు, పండుగలకు నాశనం చేయడంవల్ల కూడా శూద్ర విప్లవాలు నూతన వ్యవసాయ విప్లవాలుగా, పెట్టుబడిదారీ విప్లవాలుగా మలుపు తీసుకోలేకపోయాయి. ఉదా. కు తాజ్‌మహల్‌కు బదులుగా చెరువులు, ఆనకట్టలు నిర్మించి ఉంటే ఎంతో విప్లవకరంగా ఉండేది.

**పారిశ్రామిక యుగం - యూరపు ఆధిక్యతావాదం:**

యూరపు ఆధిక్యతకు లోబడి, యూరపులోని ఆధునిక పారిశ్రామీకరణ జరిగింది. మన దగ్గర మానవ వనరులు, ప్రకృతి వనరులు రెండూ ఎక్కువే. శూద్ర అతిశూద్ర విప్లవాలు ఇక్కడ పారిశ్రామిక విప్లవాలుగా పరిణామం చెంది ఉంటే అవి ప్రపంచానికి మార్గదర్శకం అయ్యేవి. మానవ శ్రమ మీద ఆధారపడే విధంగా సైన్సు టెక్నాలజీ అభివృద్ధి చెంది ఉండేది. యూరపు పారిశ్రామిక విప్లవం యంత్రాల మీద ఆధారపడింది. మానవ వనరుల్ని నిరుద్యోగుల్ని తయారుచేసింది. తయారైన సరుకుల్ని మానవవనరులపై ఆధారపడిన ప్రాంతాలకు తరిలిచింది. తద్వారా యిక్కడ శూద్రులు, అతిశూద్రులు నిరుద్యోగులయ్యారు. అక్కడి యజమానులు, కార్మికులు ప్రయోజనం పొందారు. అందువల్ల యూరపు పెట్టుబడిదారీ విధానం పుట్టుకతోనే సామ్రాజ్యవాదం.

పారిశ్రామిక విప్లవం ఉత్పత్తి కులాలకు పోటీగా ముందుకు వచ్చింది. మనిషి చేసే పని యంత్రాలు ద్వారా చేయించడం మొదలుపెట్టారు. ఉత్పత్తి కులాలకు శూద్రులు అనే పేరు ఇతరులు పెట్టిన పేరు. ఎలాగైతే భారతీయులను హిందువులు అని ఇతరులు పేరు పెట్టారో అలా కొందరు ఉత్పత్తి కులాలను, తెగలను శూద్రులు అని పేరు పెట్టారు. శూద్రులకు చాలామందికి శూద్రులు అని పిలవడం ఇష్టం లేదు. అలా బలవంతంగా వారిమీద శూద్రులు అని రుద్దబడుతున్నది. ఖనిజ లోహ యుగానికి ప్రతీకలైన, ప్రతినిధులైన విశ్వకర్మ కులాలవారు శూద్రులు అని పిలువడాన్ని నేటికీ వ్యతిరేకిస్తారు. ముందే చెప్పినట్టు వీరు తాము బ్రాహ్మణులకన్నా గొప్పవారమని మద్రాసు రాష్ట్రంలో కేసు నడిపారు.

**యుగ విభజన, రామాయణం, మహాభారతాలు:**

కృతయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగం, కలియుగం అనే యుగ విభజన కూడా వైష్ణవ సంప్రదాయానికి సంబంధించినది. మానవులు నాగరిక మానవులుగా ఎదగడం మొదలై మొత్తం కలిసి 10-12 వేల సంవత్సరాలు కూడా కాలేదు. కానీ ఈ యుగ విభజనలు, రామాయణం, మహాభారతాలు, కొన్ని లక్షల యేళ్ళకు చరిత్రను వెనక్కి గుంజుకుపోయి అవన్నీ ఉన్నట్టు రాశారు. అలా రాశారంటేనే అవన్నీ ఆధునిక లోహ యుగం, ఖనిజ యుగం అనంతర రచనలలోని స్పష్టమవుతున్నది. రామాయణం, మహాభారతంలో వాడిన ఆయుధాలు, నగలు, ప్రయాణాలు, వ్యవసాయం మొదలైనవన్నీ క్రీ.శ. ఆరో శతాబ్దం నాటికి స్థిరపడినవే. క్రీ.పూ. ఆరో శతాబ్దం కన్నా ముందువి కావు. అందువల్ల బుద్ధుని తర్వాత వెలసిన పాణినీ సంస్కృత వ్యాకరణం క్రీ.పూ. రెండవ శతాబ్దం నుండి, క్రీ.శ. రెండవ శతాబ్దం మధ్య రూపొందిందని నిర్ధారించారు. పాణినీ సంస్కృత వ్యాకరణాన్ని, తూచా తప్పకుండా అనుసరించిన సంస్కృత రచనలన్నీ, క్రీ.శ. రెండవ శతాబ్దం తర్వాతవి. 8500 శ్లోకాలతో ఉన్న జయా అనే కావ్యం 24 వేల శ్లోకాలుగా 8, 9 శతాబ్దాల్లో లక్షల శ్లోకాల మహాభారతంగా రూపుదిద్దుకున్నది. ఉత్పత్తి కులాలు, రామాయణం, మహాభారతాల్లో అక్కడక్కడ కనపడతాయి. కుల వివక్ష రామాయణం, మహాభారతాల్లో కొనపడడానికి కారణం అవి క్రీ.శ. రెండవ శతాబ్దం నుండి తొమ్మిదో శతాబ్దం మధ్య బౌద్ధం ప్రభావం తగ్గి, వర్ణ వాదుల ప్రభావం పెరగడం వల్ల, చేర్చుతూ రావడం జరిగింది.

(తరువాయి భాగం వచ్చే సంచికలో)



## విత్తనాలు చల్లిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు

బోనకల్లు జులై 13, ప్రజాపాలన ప్రతినిధి: బోనకల్లు మండలం కలకోట గ్రామం లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి మన్నలను పొందిన ఆదర్శ రైతు దశరథ్ గారి పంట పొలంలో వరి నాటు వేసే ప్రక్రియ కాకుండా కరివేద పద్ధతిలో వడ్లను పొలంలో చల్లిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు , రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ అత్యంత ఆధునిక పద్ధతులు అవలంబించి తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం వచ్చే విధంగా అధునాతన వ్యవసాయం చేసి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి ద్వారా మన్నలను పొందిన దశరథ గారు పొలంలో ఒడ్లు చల్లడం జరిగింది, రైతులందరూ నారు పోసి, నాటేసే పద్ధతి ద్వారా ఎక్కువ పెట్టుబడి అవుతుంది కావున, డైరెక్ట్ గా కరివేద పద్ధతిలో ఒడ్లు చల్లడం వలన తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వస్తుందని రైతులందరూ ఈ పద్ధతిని అవలంభించాలని అధికారులు కూడా రైతులకు అవగాహన కలిగించాలని రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని అలాంటి అన్నదాతలు మేలు జరిగే విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అభివృద్ధి ప్రదాత రైతు పక్షపాతి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు రైతుల కోసం ఎంతో కృషి చేస్తున్నారు అని అధికారులు,మనమందరంకూడ కృషి చేసి రైతులను అభివృద్ధి పదంలో నడిపించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండలం రైతులు,మధిర నియోజకవర్గ %ు=ా% పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జై శ్రీమన్నారాయణశ్రీమతే రామానుజాయ నమః



మధిర జులై 13, ప్రజాపాలన ప్రతినిధి:మధిర ప్రభుత్వ ఆసుపత్రి నందు కరోనా పాజిటివ్ వచ్చి చికిత్స పొందుతున్న పేషెంట్లకు గత 31 రోజుల నుంచి వికాస తరంగిణి మధిర శాఖ ఆధ్వర్యంలో ఆహార తరంగిణి ద్వారా ఉదయం అల్పాహారం మరియు రాత్రి భోజనాలు అందించడం జరిగింది. ప్రభుత్వ ఆస్పత్రి నుంచి కరోనా పేషెంట్లు పూర్తిగా కోలుకొని వెళ్ళటం వలన ఈ కార్యక్రమాన్ని సోమవారంతో ముగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు, కమిటీ సభ్యులకు, సేవకులకు వికాస తరంగిణి తరఫున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. అంతే కాకుండా మాకు సహకరించిన ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా మరియు ఆసుపత్రి సిబ్బంది అందరికీ మా వికాస తరంగిణి మధిర శాఖ ద్వారా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము. మధిర పట్టణ మరియు మండలంలో ఉన్న హిందూ బంధువులకు ఆధ్యాత్మికు లకు విజ్ఞప్తి. ఆసక్తిగలవారు వికాస తరంగిణి మధిర శాఖలో సభ్యత్వం తీసుకోవాల్సిందిగా మనవి. సభ్యత్వ రుసుము 200/- రూపాయలు ఒక సంవత్సరమునకదాతలు పుట్టినరోజులు పెళ్లిరోజులు సందర్భముగా నిరుపేద కుటుంబాలకు అన్నదానము, నిత్యావసర సరుకులు, వస్త్రదానములు గాని ఇవ్వదలచిన వారు కమిటీ వారిని సంప్రదించిన యెడల మీ పేరుమీద వారికి వికాస తరంగిణి ఆధ్వర్యంలో అందించటం జరుగుతుంది. సంప్రదించవలసిన చిరునామా కుంచం కృష్ణారావు, అధ్యక్షులు వికాస తరంగిణి మధిర శాఖ, సెల్ నెంబర్ 9440162180, 9030278644

## మొక్కలు నాటడం బాధ్యతగా తీసుకోవాలి

**ఆరోగ్య హక్కు వేదిక రాష్ట్ర అధ్యక్షుడు,అడ్వకేట్ ఆర్.ఎల్.మోతె**




మంచిర్యాల బ్యూరో, జులై 13, ప్రజాపాలన ప్రతినిధి:ఇంటిటా మొక్కలు నాటటం ప్రతిఒక్కరు భాద్యత గా తీసుకోవాలని ఆరోగ్య హక్కు వేదిక రాష్ట్ర అధ్యక్షుడు,అడ్వకేట్ ఆర్.ఎల్.మోతె అన్నారు. మంగళవారం రామకృష్ణ పూర్ లోని జోడుపంపుల ఏరియా లో ఆరోగ్య హక్కు వేదిక సభ్యులు ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనుని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆర్.ఎల్.మోతె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. అదేవిధంగా నాటిన ప్రతీమొక్కను రక్షించుకోవాలని పేర్కొన్నారు.చెట్లు పెరిగి వృక్షాలు గా మారి మానవాళి ని కాపాడుతాయన్నారు.మొక్కలు లేకపోతే ప్రాణవాయువు లేదని,మొక్కలు లేకపోతే తల దాచుకోవడానికి నీడ కూడా పొందలేమని ఆయన అన్నారు.వాతావరణం సమతుల్యంగా ఉండాలంటే మొక్కలు నాటి, వాటిని కాపాడుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పోతుల మురళి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు నంది పాటి రాజు,సభ్యులు గాజుల బాలకృష్ణ, సత్తయ్య, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: వార్డు కౌన్సిలర్ కట్ట గాంధీ



,మధిర జులై 13, ప్రజాపాలన ప్రతినిధి: అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని 22వ వార్డు కౌన్సిలర్ కట్టా గాంధీ కోరారు. అంగన్వాడీ ద్వారా బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు, అందించే పౌష్టికాహారాన్ని మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారంతో చిన్నారుల్లో గర్భిణీలకు, బాలింతల్లో రోగనిరోధక శక్తిని పెంచి, ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ నిర్మల ఆర్పి ఆశా వర్కర్ పాల్గొన్నారు.

## ఘనంగా సీత లా భవాని గొడ్ల దాటుడు పండగ

మధిర జులై 13, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మండలంవంగవీడు గ్రామంలోని గిరిజనులు లంబడిలు ప్రతి ఏటా ఆశాడమాసంలో పెద్ద పుషాల కార్తె లో మొదటి రెండు మంగళ వారాల్లో జరుపుకునే సిత్లా భవాని పండుగ ఈ రోజు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా , గ్రామ పెద్దలు మాట్లాడుతూ గిరిజన సంప్రదాయ పండుగ ప్రతి ఏడాది ఆషాడ మాసంలో పెద్ద పుషాల కార్తె లో మంగళవారం జరుపుకుంటారు అని తండా వాసులంతా ఏకమై పంట పొలాల శివారు ప్రాంతంలో గుట్ట మీద సిత్లా దేవత తో పాటు ఏడు దేవతలనుమేరమ్మ, తుల్జా, సిత్లా,మంత్రల్, ద్వాల్ అంగల్, కంకాళి, హింగ్ల, ఏర్పాటు చేసి పూజలు చేస్తారు అని తెలియజేశారు అనంతరం మాజి జడ్పీటీసీ మూడ్ ప్రియాంక మాట్లాడుతూ ఈ పండుగ రోజు సిత్లా భవాని కి పాలపొంగల్లు, జొన్న రొట్టెలు, గుగ్గిళ్ళు, కొబ్బరి ఫలహారం తో నైవేద్యంగా సమర్పించి మూగజీవలా పేగును అడ్డంగా పెట్టి పశువులను దాటిస్తారు అందుకే దీనికి గొడ్ల దాటుడు పండగ అంటారు, దీని వలన పశువులు ఆరోగ్యంగా ఉంటాయి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉంటారు అని గిరిజనుల నమ్మకం , వర్షాలు సమృద్ధిగా కురిసి గొడ్లకు మేత మరియు రైతులకు పంటలు బాగ పండుతాయి అని వారి నమ్మకం అని అన్నారు, ఈ కార్యక్రమంలో తండా పెద్దలు భూక్య హచ్యా నాయక్, కారభరి భూక్య భద్రు నాయక్, భూక్య తులిసా, భూక్య హెంమ్లా, గుగులోత్ వస్రం , బానవత్ బంగి, నాగులు, మూడ్ జాంబు, మూడ్ లక్మ్ముడు, భూక్య సక్రు పాల్గొన్నారు

## సినిమాసోప్

# దగ్గుబాటి కాంపౌండ్ సినిమాలన్నీ ఓటీటీకేనా?

కరోనా క్రైసిస్ కష్టకాలంలో సినీనిర్మాతలు గట్టెక్కేదెలా? నష్టపోవడం తప్ప వేరే మార్గం లేదా? అంటే సినిమాల్ని థియేట్రికల్ రిలీజ్ కోసం ఆపడం కంటే ఓటీటీలలో రిలీజ్ చేయడమే బెటర్ అని భావిస్తున్న వాళ్లే ఎక్కువ. అందుకు అగ్ర నిర్మాత డి.సురేష్ బాబు అతీతులేం కాదు. ఆయన తమ సినిమాల్ని ఓటీటీల్లో రిలీజ్ చేసేందుకే ఆసక్తిగా ఉన్నారు. మునుముందు పొంచి ఉన్న థర్డ్ వేవ్ భయాల నడుమ థియేటర్లను తెరిచినా కానీ జనం అంతగా రారని ఆయన నమ్ముతున్నారు. అందుకే ఎవరు ఎన్నిరకాలుగా హెచ్చరించినా దగ్గుబాటి కాంపౌండ్ సినిమాలన్నిటినీ ఓటీటీలకు విక్రయిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. మొన్నటికి మొన్న ఓటీటీ రిలీజ్ కి స్కిప్ కొట్టి థియేట్రికల్ రిలీజ్ కోసం నారప్ప చిత్రాన్ని రెడీ చేస్తున్నారని ప్రచారమైంది. కానీ అంతలోనే వెంకీ నటించిన నారప్ప ఓటీటీ రిలీజ్ తేదీ ప్రకటించి షాకిచ్చారు. అమెజాన్ ప్రైమ్ వీడియో లో జూలై 20న నారప్ప ప్రసారం కానుంది. ఆ మేరకు అమెజాన్ ప్రైమ్ నుంచి అధికారిక ప్రకటన వెలువడడం షాకిచ్చింది. ఈ చిత్రం భారతదేశం సహా 200 పైగా దేశాలు భూభాగాలలో ప్రసారం కానుంది. వెంకీ నటించిన సీక్వెల్ మూవీ



దృశ్యం 2 డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో రిలీజ్ కానుందని సమాచారం. ఇక సురేష్ ప్రొడక్షన్ నుంచే వస్తున్న విరాటపర్వం డీల్ కోసం నెట్ ఫ్లిక్స్ తో మంతనాలు సాగిస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒప్పందం దాదాపు ఖరారైందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ మూవీ పెండింగ్ చిత్రీకరణ పూర్తి చేసుకుని ఇతర పనుల్ని ముగించేందుకు ప్రణాళికల్లో ఉన్నారు. రానా- సాయిపల్లవి జంటగా వేణు ఉడుగుల ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుత సన్నివేశం చూస్తుంటే తెలంగాణ ఫిలింఛాంబర్ నియమావళి గురించి దగ్గుబాటి కాంపౌండ్ అంతగా వర్రీ అయినట్టు కనిపించడం లేదు. ఎగ్జిబిటర్ల బాధలను దృష్టిలో ఉంచుకుని నిర్మాతలు ఎవరూ తమ సినిమాలను ఓటీటీల్లో రిలీజ్ చేయొద్దని ఇంతకుముందు తెలంగాణ ఫిలింఛాంబర్ హెచ్చరించింది. ఓటీటీలకు విక్రయిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ప్రధాన కార్యదర్శి నారంగ్ హుకుం జారీ చేశారు. కానీ దానిని సురేష్ ప్రొడక్షన్స్ అంతగా పట్టించుకోలేదా? అందుకే ఓటీటీ రిలీజ్ ల వైపే మొగ్గు చూపుతోందా? అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే నారప్ప బాటలోనే దృశ్యం 2.. విరాటపర్వం చిత్రాలను ఓటీటీల్లో రిలీజ్ చేయనున్నట్టు దగ్గుబాటి కాంపౌండ్ ఇంకా ప్రకటించలేదు. దానికి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే వరకూ ఆగాలి. ఇక డి.సురేష్ బాబు బాటలోనే చాలా మంది నిర్మాతల్లో థర్డ్ వేవ్ భయాలు అలానే ఉన్నాయి. అందుకే ఓటీటీ మార్గం వైపు ఆలోచిస్తున్నారన్న గుసగుసలు ప్రస్తుతం వేడెక్కిస్తున్నాయి. నాని – టక్ జగదీష్ .. నితిన్ – మ్యాస్ట్రో లాంటి చిత్రాలు ఓటీటీ రిలీజ్ లను కాదనుకుని థియేట్రికల్ రిలీజ్ కోసం వేచి చూస్తున్నాయని ప్రచారమవుతోంది. కానీ మునుముందు సన్నివేశం ఎలా మారనుందో చూడాలి.

# రాజమౌళి అందరి పనిని ఈజీ చేస్తారు

టాలీవుడ్ జక్కన్న రాజమౌళి తో సినిమా అంటే చాలా కష్టం అని.. ఆయన నటీ నటులను మరియు సాంకేతిక నిపుణులను చాలా కష్టపెడుతాడు అంటూ కూడా ప్రచారం జరుగుతుంది. కాని అవన్ని నిజం కాదని ఆయనతో వర్క్ చేసిన.. చేస్తున్న కొందరు చెబుతున్నారు. ఇటీవల మాటల రచయిత సాయి మాధవ్ బుర్ర మాట్లాడుతూ రాజమౌళి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాను బాహుబలి సమయంలోనే రాజమౌళితో వర్క్ చేయాల్సి ఉన్నా కూడా కొన్ని కారణాల వల్ల ఆ సినిమాకు వర్క్ చేయలేక పోయాను. కాని ఆర్ ఆర్ ఆర్ సినిమాకు నాకు ఆ అవకాశం వచ్చిందని అన్నాడు. రాజమౌళి తో సినిమా అనగానే చాలా మంది చాలా రకాలుగా భయ పెట్టారు. కాని ఆయనకు ఏం కావాలో చాలా క్లారిటీగా ఆయన ఉంటారు. పదే పదే మార్పులు చేర్పుల అవసరం ఉండదు. రచయితగా నా పనిని చాలా సులభం చేశారు. ప్రతి విషయంలో ఆయన చాలా స్పష్టంగా ఉండటం వల్ల ఎలాంటి ఇబ్బంది లేకుండానే నా వర్క్ పూర్తి అయ్యిందని సాయి మాధవ్ బుర్ర అన్నాడు. ప్రతి ఒక్కరి పని చాలా ఈజీగా అయ్యేలా రాజమౌళి పని ఉంటుందని.. ఆయన ఎంతో క్లారిటీగా అన్ని విషయాల్లో కూడా ఉండటం వల్ల ప్రతి ఒక్కరు కూడా తమ పనిని ఈజీగా చేసేస్తారని చెప్పుకొచ్చాడు. ఇక ఆర్ ఆర్ ఆర్ లో హీరోల పాత్రలను గురించి సాయి మాధవ్ మాట్లాడుతూ.. రెండు సింహాలు హోరా హోరీ గా పోరాటం చేస్తున్నట్లుగా సినిమా ఉంటుంది. ఇద్దరికి కూడా సమానమైన స్క్రీన్ స్పేస్ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చాడు. రెండు పాత్రలకు ఆయన ఇచ్చిన ప్రాముఖ్యత సినిమా లో ఇద్దరు హీరోల రేంజ్ ను చూపిస్తుంది. రాజమౌళి సెట్ లో ప్రతి ఒక్కరి పనిని చాలా ఈజీగా మార్చేస్తారు. ఆయన ప్రతి విషయంలో కూడా చాలా డెప్త్ గా ఆలోచించడంతో పాటు అన్ని విషయాల్లో కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. ఆర్ ఆర్ ఆర్ సినిమా విడుదల తేదీ విషయంలో ప్రస్తుతం ఆసక్తికర చర్చ జరుగుతోంది. ప్రస్తుతం సినిమా చివరి దశ షూటింగ్ ను జరుపుతున్నారు. రికార్డు స్థాయిలో సినిమాను పలు భాషల్లో పలు దేశాల్లో విడుదల చేసేందుకు గాను



ఏర్పాట్లు జరుగుతున్నాయి. 1940 బ్యాక్ డ్రాప్ తో అల్లూరి మరియు కొమురం భీమ్ల పాత్రలను తీసుకుని కల్పిత కథతో రూపొందించిన ఈ సినిమా పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి.




స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహ క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేడ్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహ క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్దే అంబేడ్కరిజం. అంబేడ్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.


1. స్నేహ క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహ మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహ సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3. స్నేహ వాణి: స్నేహ క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4. స్నేహ మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహ స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహ టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేడ్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రోడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్క్యాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహ హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.
14. అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in


# తిమ్మరుసుకే దిమ్మతిరిగే ట్రీట్ ముందుంది!

ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్యంతో నటుడు సత్యదేవ్ విజయం అందుకున్న సంగతి తెలిసిందే. నటుడిగా అతడికి మంచి పేరొచ్చింది. ప్రస్తుతం అతడు నటిస్తున్న సినిమా తిమ్మరుసు. ట్యాక్సీవాలా ఫేం ప్రియాంక జవాల్కర్ కథానాయిక. కిర్రాక్ పార్టీ లాంటి బ్లాక్ బస్టర్ తరువాత దర్శకుడు శరణ్ కొప్పిశెట్టికి రెండవ చిత్రమిది. విజయనగర సామ్రాజ్యానికి చెందిన మహామంత్రి తిమ్మరుసు పేరునే ఈ మూవీకి టైటిల్ గా ఎంపిక చేయడం ఆసక్తికరం. తిమ్మరుసు అన్ని పనులు పూర్తి చేసుకుని జూలై 30 న రిలీజ్ కి రెడీ అవుతోంది. తాజాగా సత్యదేవ్ -ప్రియాంక జవాల్కర్ జంటపై తెరకెక్కించిన ప్రోమో సాంగ్ నుంచి ఒక ఫోటో రిలీజైంది. ఈ ఫోటోలో ప్రియాంక జవాల్కర్ ఎంతో స్టైలిష్ గా కనిపిస్తోంది. వైట్ షర్ట్ మినీ స్కర్ట్ ధరించి గాగుల్స్ పెట్టుకుని కార్ పై కూచుని గాలి పంకాను ఆస్వాధిస్తూ ఎంతో పోష్ లుక్ తో ఆకట్టుకుంటోంది. అలాగే సూట్ ధరించిన సత్యదేవ్ అంతే స్టైలిష్ గా కనిపిస్తున్నారు. ప్రోమో షూట్ నుండి స్టిల్ స్టైలిష్ గా ఆకట్టుకుంది. శ్రీచరణ్ పాకాల ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈస్ట్ కోస్ట్ ప్రొడక్షన్స్- ఎస్ ఒరిజినల్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సుజన్ యరబోలు ఒక నిర్మాత. కోవిడ్ -19 సెకండ్ వేవ్ తరవాత రిలీజవుతున్న తొలి చిత్రంగా తిమ్మరుసు రికార్డుల కెక్కుతోంది. ఆ తర్వాత వరుసగా సినిమాలు రిలీజ్ కానున్నాయి. నారప్ప-దృశ్యం 2-విరాటపర్వం



థియేట్రికల్ రిలీజ్ కావాల్సి ఉన్నా.. ఓటీటీల్లో రిలీజవుతున్నాయన్న ప్రచారం ఉంది.

# రవితేజ టైటిల్ హైజాక్ పై బాలయ్య ఫ్యాన్స్ మండిపాటు

రవితేజ హీరోగా శరత్ మండవ దర్శకత్వంలో ఇటీవలే ప్రారంభం అయిన సినిమా ఫస్ట్ లుక్ ను విడుదల చేసిన విషయం తెల్సిందే. ఈ సినిమాకు ఎమ్మార్వో లేదా మరోటి అంటూ ప్రచారం జరుగుతున్న సమయంలో ఎవరు ఊహించని విధంగా రామరావు ఆన్ డ్యూటీ అంటూ అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమా చిత్రీకరణ మొదలైనప్పటి నుండే అంచనాలు భారీగా ఉన్నాయి. కొత్త దర్శకుడు అయినా కూడా రవితేజకు సూట్ అయ్యే మంచి కథ.. మంచి కంటెంట్ ఉండే సినిమా అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతున్న నేపథ్యంలో టైటిల్ మరింతగా సినిమాపై ఆసక్తిని పెంచే విధంగా ఉందంటూ రెస్పాన్స్ దక్కింది. రవితేజ అభిమానులు ప్రస్తుతం ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లుగా చెబుతున్నారు. ఖిలాడి సినిమా విడుదలకు సిద్దం అయినా కూడా రామరావు ఆన్ డ్యూటీ సినిమా కోసమే వెయిటింగ్ అంటూ కొందరు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. అంతటి క్రేజ్ ను దక్కించుకున్న రామారావు ఆన్ డ్యూటీ సినిమా విషయంలో బాలయ్య అభిమానులు కొందరు సోషల్ మీడియా లో మండి పడుతున్నారు. చాలా రోజులుగా బాలకృష్ణ హీరోగా అనీల్ రావిపూడి రామారావు గారు అనే సినిమాను చేసేందుకు చర్చలు జరుపుతున్నారని.. త్వరలోనే ఆ సినిమా పట్టాలెక్కే అవకాశం ఉందని తెలిసి కూడా రామారావు టైటిల్ ను రవితేజ హైజాక్ చేయడం ఎంత వరకు కరెక్ట్ అంటున్నారు. రామారావు టైటిల్ బాలయ్య కు అనుకుంటూ ఉన్న సమయంలో రవితేజ సినిమా మేకర్స్ కాస్త అయినా చర్చించాలి కదా అంటూ నందమూరి అభిమానులు నెట్టింట హడావుడి చేస్తున్నారు. రవితేజ మరియు శరత్ మండవ కాంబోలో రూపొందుతున్న టైటిల్ విషయంలో అనీల్ రావిపూడి రెస్పాన్స్ ఏంటీ అంటూ నందమూరి అభిమానులు ప్రశ్నిస్తున్నారు. బాలయ్య కోసం అనీల్ ఆ టైటిల్ ను ఎందుకు రిజిస్టర్ చేయలేదు అంటూ కొందరు ప్రశ్నిస్తుండగా కొందరు మాత్రం టైటిల్ విషయంలో అనీల్ ఎందుకు స్టాండ్ తీసుకోలేక పోయాడు అంటూ మరి కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బాలయ్య కోసం అనుకున్న కథ ను ఇప్పటికి అలాగే అనీల్ రావిపూడి ఉంచాడు. ఇప్పుడు కాకున్నా కొన్నాళ్ల తర్వాత అయినా బాలయ్యతో ఆయన సినిమా చేస్తాడనే నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. కాని బాలయ్య కోసం టైటిల్ ను అనీల్ రావిపూడి రిజిస్టర్ మాత్రం చేయించలేదు. టైటిల్ ను రిజిస్టర్ చేయించక పోవడం వల్ల ఇప్పుడు శరత్ మండవ ఆ టైటిల్ ను వాడేశాడు. బాలయ్య అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న సినిమా మొదలు కాకుండానే నిరాశ పర్చిందని కామెంట్స్ వినిపస్తున్నాయి. అనీల్ రావిపూడి కాస్త జాగ్రత్తపడి ఉంటే బాగుండేదని కొందరు అభిమానులు అంటున్నారు. ఇప్పుడు అనుకుని ఏమీ లాభం లేదు.. రామారావు ఆన్ డ్యూటీ సినిమా సక్సెస్ అవ్వాలని ఆ




పేరుకు మరింతగా పాపులారిటీ రావాలని ఆశించడం తప్ప ఇప్పుడు ఏమీ చేయలేము అంటూ కొందరు నందమూరి అభిమానులు అంటున్నారు. బాలయ్య తో అనీల్ రావిపూడి సినిమా చేస్తే మరి ఏ టైటిల్ ను తీసుకుంటాడో చూడాలి. ప్రస్తుతం ఎఫ్ 3 సినిమా ను చేస్తున్న అనీల్ రావిపూడి ఆ తర్వాత బాలయ్య తో ఒక సినిమాను చేసేందుకు సిద్దం అవుతాడనే వార్తలు వస్తున్నాయి. భారీ ఎత్తు అంచనాలున్న అఖండ సినిమా తర్వాత గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఒక సినిమాను బాలయ్య చేయబోతున్నాడు. ప్రస్తుతం అఖండ సినిమా షూటింగ్ లో పాల్గొంటున్నాడు. ఆ తర్వాత గోపీచంద్ మూవీ పట్టాలెక్కబోతుంది.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989